TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

**King Daily News Paper**

PUBLISHED FROM HYDERABAD AND GUNTUR

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 194 శనివారం, మే 30, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం **నమ్మకమైన వైద్య నిపుణులు**

## అత్యుత్తమమైన సేవలు,

ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర

మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

| మా ప్రత్యేకతలు | | |
|---|---|---|
| • అత్యవసర & క్రిటికల్ కేర్ | • జనరల్ మెడిసిన్ | • ప్లాస్టిక్ సర్జరీ |
| • ప్రమాద సేవలు | • జనరల్ సర్జరీ | • పల్మనాలజీ |
| • ప్రసూతి & గైనకాలజీ | • మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ | • యూరాలజీ |
| • ఆర్థోపెడిక్స్ | • పిల్లల వైద్యం & శిశు సంరక్షణ | • డెర్మటాలజీ |
| • జాయింట్ రీప్లేస్‌మెంట్స్ | • న్యూరాలజీ | • సైకియాట్రీ |
| | • న్యూరోసర్జరీ | • ఫిజియోథెరపీ |

Design: gkskg.com

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • info@jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు
అత్యుత్తమమైన సేవలు,
ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.
జైత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
మా ప్రత్యేకతలు
• అత్యవసర & క్రిటికల్ కేర్ • ప్రమాద సేవలు • ప్రసూతి & గైనకాలజీ • ఆర్థోపెడిక్స్ • జాయింట్ రీప్లేస్‌మెంట్స్ • జనరల్ మెడిసిన్ • జనరల్ సర్జరీ • మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ • పిల్లల వైద్యం & శిశు సంరక్షణ • న్యూరాలజీ • న్యూరోసర్జరీ • ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ • యూరాలజీ • డెర్మటాలజీ • సైకియాట్రీ • ఫిజియోథెరపీ
నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ
అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్
+91 85230 89599 +91 86889 09384
www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

# సంపాదకీయం

**ఆదివారం, మే 31, 2026**

## డేటా సెంటర్ల వెనుక రెండో కోణం...

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఎజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా:

ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్ -గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. డేటా సెంటర్లు అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ -వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు భారతదేశం తన డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా తన కృత్రిమ మేధ లక్ష్యాలను సాధించాలనుకుంటోంది. ఇది అమలు చేయబడిన భారీ పెట్టుబడులు నిస్సందేహంగా ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేస్తాయి, సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తాయి. అయితే, దీని కోసం అధిక విద్యుత్, భారీ మొత్తంలో నీటి వినియోగం వల్ల కలిగే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం చాలా అవసరం. భారతదేశం 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ, ఎఐ వృద్ధి ఆ ఇంధన పునాదులను పరీక్షించనుంది. అదే విధంగా, తీవ్ర నీటి కొరత ఉన్న దేశంలో, సాంప్రదాయ జల శీతలీకరణ ప్రత్యామ్నాయాలు ఇకపై సాధ్యం కాకపోవచ్చు. అలాగే, నివేదికల ప్రకారం, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి డేటా సెంటర్ విధానాలలో సస్టైనబిలిటీ ప్రొవిజన్లు చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశం విజయం సాధించాలంటే, ఈ అంతరాలను వెంటనే పూడ్చుకోవాలి.

**- ఎడిటర్**

# ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు”

విద్యారంగంలో ఆదర్శ ఉపాధ్యాయుడిగా “ ఇంతింతై వటుడింతై”అన్న చందంగా ప్రత్యేక ఉపాధ్యాయుడి స్థాయి నుండి మొదలై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడి స్థాయి వరకు అంచెలంచెలుగా వివిధ పదోన్నతులు పొంది సుమారు 37 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించి, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలలోను ఖమ్మం, సిద్దిపేట జిల్లాలలో వివిధ పట్టణ ప్రాంతాలలోను విశిష్టంగా పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా....ప్రశంసలు ,మండల ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా ప్రశంసలు పొందిన శ్రీ . కూరపాటి జగన్ మోహన్ రాజు గారు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాల ఖాజీపూర్ మండలం అక్బర్ పేట భూంపల్లి మండలం సిద్దిపేట జిల్లా లో సేవలందిస్తూ నేడు(31-05-2026) ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

మీ అంకితభావం, క్రమశిక్షణ, సేవా తపన మాకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయం.

మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, ప్రశాంతతతో నిండియుండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు

**భార్య - కూరపాటి వెంకటరామలక్ష్మి**

**కుమారులు - కూరపాటి పునీత్ ప్రశాంత్, కూరపాటి యశ్వంత్**

# చిన్న కాంట్రాక్టర్లకి ఇచ్చిన నిధులు, టెండర్లపై శ్వేతపత్రం కోసం డిమాండ్

**చిన్న కాంట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చిన ఈ జీవో 17 రద్దయ్యే వరకు, బడుగు బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కే వరకు పోరాటం ఆపేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.**

**రేవంత్ రెడ్డి ఒక 'రెన్యూవల్ సీఎం' మాత్రమే**

**2028లో మన ప్రభుత్వమే వస్తుంది - 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం**

హైదరాబాద్: ఇందిరాపార్కు వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (ఏంఅ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు, 420 హామీలతో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్.. అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాలను నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు.



కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు ఇస్తామని దగా చేసిన కాంగ్రెస్

ఎన్నికల ముందు చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం (మొత్తం 72 శాతం) రిజర్వేషన్లు ఇస్తామని నమ్మబలికారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ అధికారం లోకి వచ్చాక 72 శాతం కాదు గదా, 72 పైసలు కూడా ఈ వర్గాలకు ఇవ్వకుండా అడ్డగోలు జీవోలను తెచ్చారని మండిపడ్డారు. చివరికి గురుకుల పాఠశాలల్లో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు సరఫరా చేసే కూరగాయలు, చికెన్, పాలు, బ్రెడ్ వంటి వాటిని కూడా దక్కకుండా చేస్తూ 'జీవో నెం.17' (ఊ 17) తీసుకువచ్చి, ఆ టెండర్లను పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చిన్న కాంట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చిన ఈ జీవో 17 రద్దయ్యే వరకు, బడుగు బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కే వరకు పోరాటం ఆపేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

చిన్న కాంట్రాక్టర్లకి ఇచ్చిన నిధులు, టెండర్లపై శ్వేతపత్రం కోసం డిమాండ్

ఇవాళ రాష్ట్రంలో కాంట్రాక్టులు కేవలం ఇద్దరికే దక్కుతున్నాయని, రేవంత్ రెడ్డి బామ్మర్దికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకుకే అన్ని కాంట్రాక్టులు ఇస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సొంత నియోజకవర్గం కొడంగల్ - నారాయణ పేట ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రూ.4 వేల కోట్ల కాంట్రాక్టును తన అనుయాయులకే ఇచ్చుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కేవలం వాళ్ల బంధువులకే కాకుండా, బీజేపీ ఎంపీ సీఎం రమేష్కు రూ.1300 కోట్ల కాంట్రాక్టులు ఇస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్ల అప్పు చేశారని, అందులో రూ.4 అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఇచ్చారా అని ప్రశ్నించారు. చిన్న కాంట్రాక్టర్లకు విడుదల చేసిన నిధులు మరియు చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము రేవంత్ సర్కార్కు ఉందా అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి ఒక 'రెన్యూవల్ సీఎం' మాత్రమే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో గద్దెనెక్కారని, ఆయన ఒక రెగ్యులర్ సీఎం కాదని, కేవలం 'రెన్యూవల్ సీఎం' (ఖీవనివలిజీశ్రీ అఓ) అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఢిల్లీ కాంగ్రెస్ హైకమాండ్కు నెలనెలా కప్పం (డబ్బులు) పంపి తన కుర్చీని కాపాడుకుంటున్నారని, ఢిల్లీకి బ్యాగులు మోసుకుంటూ పోయినన్ని రోజులు మాత్రమే ఆయన ఉద్యోగం ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణా బడుగులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా ఢిల్లీ హైకమాండ్ మౌనంగా ఉండటానికి ఇదే కారణమన్నారు. ఈ ద్రోహానికి రేవంత్ రెడ్డితో పాటు రాహుల్ గాంధీని, మల్లికార్జున ఖర్గేని కూడా నిలదీయాలని పిలుపునిచ్చారు.

కేసీఆర్ హయాంలో సంపద సృష్టి - అద్భుత ప్రగతి

గత బీఆర్ఎన్ ప్రభుత్వంలో కేసీఆర్ 'సంపద సృష్టించాలి-పేదలకు పంచాలి' అనే దృక్పథంతో పనిచేశారన్నారు. నాడు చిన్న చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుని గౌరవంగా నిలబెట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ అప్పులు చేసి 1000కి పైగా గురుకులాలు కట్టించి, 6.50 లక్షల మంది బడుగు విద్యార్థులకు ఒక్కొక్కరిపై రూ.1.20 లక్షల నుండి రూ.1.25 లక్షల వరకు ఖర్చు పెట్టి కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, బూట్లు, బట్టలు, నాణ్యమైన భోజనం అందించారని పేర్కొన్నారు. అప్పులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని, జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తెచ్చారని, 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, 15 లక్షల మంది ఆడబిడ్డలకు మేనమామ కట్నంగా కల్యాణలక్ష్మి కింద ఆర్థిక సాయం అందించారని తెలిపారు. రైతులకు రూ.72 వేల కోట్ల రైతుబంధు సాయాన్ని నేరుగా ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు. ముఖం బాగాలేక అద్దం పగులగొట్టుకున్న చందంగా.. తాము చేతగాక కేసీఆర్ అప్పులు చేశాడని రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. హద్దుమీరి మాట్లాడితే ఊరుకునేది లేదని, “తెలంగాణ తెచ్చిన మగోడు, మొనగాడు కేసీఆర్” అని కేటీఆర్ గర్వంగా ప్రకటించారు.

2028లో మన ప్రభుత్వమే వస్తుంది - 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

హైదరాబాద్, మే 30, (న్యూస్ పల్స్): తెలంగాణ రాష్ట్రంలో ఎండ తీవ్రత పీక్ స్టేజ్‌కు చేరింది. పది జిల్లాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండగా.. వడదెబ్బ కారణంగా శుక్రవారం ఒక్కరోజే వివిధ జిల్లాల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని 46 మండలాల్లో తీవ్రమైన వడగాలులు వీస్తున్నాయి. మరో రెండు రోజుల పాటు ఈ వడగాలుల తీవ్రత కొనసాగుతుందని.. అయితే ఆదివారం నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జూన్ 1వ తేదీ తర్వాతే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని వెల్లడించింది.తెలంగాణ రాష్ట్రంలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. వేసవి తీవ్రత రోజురోజుకూ ఎక్కువవుతుండటంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. రాష్ట్రంలోని దాదాపు పది జిల్లాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి దూసుకుపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా నిప్పుల కొలిమిని తలపిస్తోంది. శుక్రవారం నమోదైన గణాంకాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ ప్లానింగ్ సొసైటీ అందించిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతాల్లో 46.2 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి.రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో 45.6 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ధర్మపురిలో 45.4 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా మునగాలలో 45.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, ములుగు జిల్లా వెంకటాపూర్, వరంగల్ జిల్లా సంగెం ప్రాంతాలలో సైతం రికార్డు స్థాయిలో 45.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భారీ ఉష్ణోగ్రతలకు తోడు తీవ్రమైన వడగాలులు తోడవడంతో రోడ్లన్నీ మధ్యాహ్నం వేళ జనసంచారం లేక కర్ఫ్యూను తలపిస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లోని సుమారు 46 మండలాల్లో వడగాలులు తీవ్ర ప్రభావం చూపించాయి. అత్యధికంగా మంచిర్యాల జిల్లాలోని 9 మండలాల్లో వడగాలులు వీయగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 8 మండలాలు, పెద్దపల్లిలో 7, నిర్మల్‌లో 6, జగిత్యాలలో 5 మండలాల్లో తీవ్రమైన వేడి గాలులు జనాన్ని అల్లాడించాయి. వీటితో పాటు ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో చెరో 3 మండలాల్లో, ములుగు జిల్లాలోని 2 మండలాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. శనివారం కూడా ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రత్యేకంగా హెచ్చరికలు జారీ చేసింది.మరోవైపు, ఈ తీవ్రమైన ఎండల కారణంగా రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఉష్ణోగ్రతల తట్టుకోలేక, వడదెబ్బ తగిలి శుక్రవారం ఒక్కరోజే వివిధ జిల్లాల్లో తొమ్మిది మంది మృతి చెందారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా వాతావరణ శాఖ ఒక సానుకూల వార్తను కూడా అందించింది. రాబోయే ఒకటి రెండు రోజుల పాటు తీవ్రమైన వడగాలుల పరిస్థితులు ఉంటాయని హెచ్చరించినప్పటికీ ఆదివారం నుంచి వాతావరణంలో మార్పులు వస్తాయని పేర్కొంది. ఆదివారం ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దీనివల్ల వచ్చే నెల ఒకటో తేదీ తర్వాత నుంచి ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పడతాయని అప్పటివరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అధికారులు సూచించారు.


## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు”



**కూరపాటి. జగన్ మోహన్ రాజు...** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు

**శ్రీమతి వెంకట రామ లక్ష్మి**

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపూర్ లో సుమారు 3 సంవత్సరాలుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి ఈరోజు ఉద్యోగ విరమణ పొందుచున్న శ్రీ. కూరపాటి. జగన్ మోహన్ రాజు గారి నుండి “పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు' స్వీకరిస్తున్న శ్రీ. లగిశెట్టి. లక్ష్మీ నరసింహులు.. పాఠశాల గణిత సహాయకులు.

ఇట్లు

భార్య - **కూరపాటి వెంకటరామలక్ష్మి**

కుమారులు - **కూరపాటి పునీత్ ప్రశాంత్, కూరపాటి యశ్వంత్**

**కలిదిండి రఘురామరాజు - కలిదిండి సుమలత**

పబ్లిషర్ ఆఫ్ శ్వేత తెలుగు డైలీ

**కె ఆర్ జె సంతోష్**

పబ్లిషర్ కింగ్ డైలీ న్యూస్ పేపర్

**డాక్టర్ అద్వైత** ఎంబిబిఎస్

# ఎస్ఐ ఆర్ పైన అందరు అవగాహన పెంచుకోవడం సంతోషం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ఎస్ఐఆర్ పైన అందరు అవగహన పెంచుకోవడం సంతోషంఎస్ఐఆర్ వల్ల సామాన్యులు, పేదలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాబోతున్నాయో నాయకులు గుర్తించడం మంచి పరిణామం. ఎస్ఐఆర్ లంబాడీలు,ఆదివాసీలు, వలస కార్మికులకు పెద్ద సమస్య కావొచ్చు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా మంది వలస పోయారుమహిళలకు కూడా ఎస్ఐఆర్ వల్ల సమస్యలు ఎదురుకావొచ్చు.ఎస్ఐఆర్ వల్ల దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశం ఉందిఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారంపైన సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.బూత్ ఎన్ రోలర్ సాయంతో గతంలో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్ షిప్ చేయించాంఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి రాహుల్ గాంధీ తో సన్మానం చేయించాం.గతంలో కాంగ్రెస్ సభ్యత్వంలో కీలక పాత్ర పోషించిన ఎన్ రోలర్స్ ను ఎస్ఐఆర్ విషయంలో పరిగణనలోకి తీసుకోవాలిడిజిటట్ మెంబర్ షిప్ కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంఛార్జ్ ను నియమించి నిరంతరం పర్యవేక్షించాంఎస్ఐఆర్ కోసం 119 నియోజకవర్గాలు,17 లోక్ సభ నియోజకవర్గాలకు ఇంఛార్జ్ ల నియమించాలి.అసెంబ్లీ ఇంఛార్జ్ లు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందేఇంఛార్జ్ లు కరెక్ట్ గా పనిచేస్తే ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా



చూడొచ్చు.ఇంఛార్జ్ మంత్రులు ప్రతి 10 రోజులకు ఒక రోజు పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా పనిచేయాలిక్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను ఇంఛార్జ్ మంత్రులు కలవాలి.నేను కూడా 10 రోజులకోసారి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలను కలుస్తానునెలలో మూడు రోజులు పార్టీ కార్యకర్తల కోసం సమయం ఇస్తాపార్టీ కోసం పనిచేయాల్సిందే.మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందే,నాతో పాటు ఎవరికి మినహాయింపు ఇవ్వొద్దుమాజీ పీసీసీ అధ్యక్షుల సలహాలు,సూచనలు తీసుకోవాలి.)దాదాపు గా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశాంపార్టీ తరుపున ఇప్పుడు వేలాది మంది సర్పంచ్ లున్నారు,మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారువలసలు పోయిన వారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలిపార్టీ నాయకులంతా సమన్వయం తో ముందుకు వెళ్లాలి.నాయకులు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు బూత్ స్థాయికి వెళ్తారురాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలో బాధ్యత అప్పగించాలిహైదరాబాద్ నగర పరిధిలోని 15 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పైన అసెంబ్లీల వారీగా సమావేశాలు పెట్టాలి.ఎస్ఐఆర్ పైన మహిళా కాంగ్రెస్ తరుపున క్లస్టర్ల వారీ గా సమావేశాలు నిర్వహించాలి.

## వడ్రంగి, స్వర్ణకార, కమ్మర, కంచరి మరియు శిల్పులను విశ్వబ్రాహ్మ ణులు గా గుర్తించాలి

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాధం



వడ్రంగి, స్వర్ణకార, కమ్మర, కంచరి మరియు శిల్పులను విశ్వబ్రాహ్మ ణులు గా గుర్తించాలనిఅఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాధం విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఃఖఅఅ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను గాంధీ భవన్ లో కలిసి మన పంచ వృత్తులైనవడ్రంగి, స్వర్ణకార, కమ్మర, కంచరి మరియు శిల్పుల జనాభాను ఏకీకృతం చేసి విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ కులం గా పరిగణించి ప్రకటించుటకు ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞాపన పత్రము అందజేసారు. అందుకు మహేష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ దానికి ఆయన అలాగే చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన కౌలే జగన్నాధం అధ్యక్షులు, పడాల సతీష్ చారి అధికార ప్రతినిధి, కనపర్తి లక్ష్మణ్ చారి గౌరవ సలహాదారు, కొల్లోజు శ్రీనివాస్ చారి ఉపాధ్యక్షులు, కస్తోజు శ్రావణి మహిళా అధికార ప్రతినిధి , మూట కోడూరు పద్మశ్రీ అధ్యక్షులు కల్చరల్ కమిటీ మరియు కె లోకనాథం ఇఅ మెంబర్ తదితరులు హాజరైన్నారు

## ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన ఉ.నా.ఖీబి.ఔనీ.679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు



కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది.

జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ ఛైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



కరీంనగర్ మే 30 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఎమ్మెల్సీలు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా బయటపడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారు తెలిపారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికారుల అండతో రైతులపై ఒత్తిడి తెస్తూ ధాన్యాన్ని బలవంతంగా రైస్ మిల్లర్లకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. కనీసం గన్నీ బ్యాగులు కూడా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, క్వింటాల్‌కు 41 కిలోల తూకం ఉన్నప్పటికీ, రైస్ మిల్లర్లు తరుగు పేరుతో 10 కిలోల వరకు కోత విధిస్తూ రైతులను తీవ్రంగా దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీ ధరను నిర్ణయించి, కొనుగోలుకు అయ్యే వ్యయాన్ని, రవాణా ఖర్చులను రీయింబర్స్ చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ మంత్రుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కొనుగోలు గణాంకాలపై పరస్పర విరుద్ధమైన ప్రకటనలు వస్తున్నాయని, ఇది రైతులను తప్పుదారి పట్టించడమేనని రాంచందర్ రావు గారు పేర్కొన్నారు. ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటకు కూడా ఇదే దుస్థితి పట్టిందని, జమ్మికుంటతో పాటు అనేక మార్కెట్ యార్డుల్లో మొక్కజొన్న నిల్వలు పేరుకుపోయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా కేంద్ర నిధులతో వీటిని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి ముద్దవ్వడమే కాకుండా, మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, జిల్లా కలెక్టర్లు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల గోసను పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను గుర్తించి, రైతులను ఆదుకోవాలని బీజేపీ హెచ్చరిస్తోందని రాంచందర్ రావు గారు తెలిపారు.

## చదువే ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం: మంత్రి సీతక్క

**అంగన్వాడీల బలోపేతం నుంచి బాలికల సాధికారత వరకు ప్రజా ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో మహిళా వారోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క**

హైదరాబాద్: కొంగరకలాన్లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో మహిళా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నేహ సంఘాల మాక్ పార్లమెంట్, "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం, అంగన్వాడీ యూనిఫార్మ్‌ల పంపిణీ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రపంచాన్ని, జీవితాన్ని మార్చే శక్తి చదువుతోనే సాధ్యమవుతుంది. ఒకవేళ జీవితంలో అన్నీ కోల్పోయినా చదువు ఉంటే మళ్లీ నిలబడగలుగుతాం" అని పేర్కొన్నారు. బాలికలు కార్పొరేటర్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నెల్సన్ మండేలా చెప్పిన ప్రపంచాన్ని మార్చి శక్తి విద్యకు ఉంది అనే సూక్తిని ప్రస్తావించిన మంత్రి, చదువుతో పాటు సంస్కారం కూడా జీవితంలో అంతే ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, సమాజంతో మమేకం కావడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం అవసరమని సూచించారు.

స్నేహ సంఘాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది టీనేజీ బాలికలను పదివేలకు పైగా స్నేహ గ్రూపులుగా ఏర్పాటుచేసి భద్రత, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, సాధికారత అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా వాటిని విద్య, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. "పెళ్లి అయినా, వృద్ధాప్యం వచ్చినా మీతో ఉండేది మీ చదువు, మీ విజ్ఞానం మాత్రమే" అని పేర్కొంటూ ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. అంగన్వాడీ యూనిఫార్మ్‌ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ, తెలంగాణకు ఐసిడిఎస్ సేవల బీజం మహబూబ్నగర్ నుంచే పడిందని గుర్తు చేశారు. 1975లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ చిన్నారుల కు పోషకాహారాన్ని అందించే విధంగా ఐసిడిఎస్ సేవలను ప్రారంభించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ సేవలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతోందన్నారు. గర్భధారణ దశ నుంచి మూడేళ్ల వయస్సు వరకు పిల్లల పోషకాహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గతంలో లేని యూనిఫార్మ్‌లను ప్రస్తుతం అందిస్తున్నామని, 57 రకాల విద్యా, ఆట వస్తువులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. "తొలి ముద్ద" కార్యక్రమం ద్వారా అల్పాహారం, పాలు, గుడ్లు, పోషకాహారం అందిస్తున్నామని వివరించారు.




"ప్రైవేట్ నర్సరీల్లో అన్నం, పాలు, గుడ్లు ఇవ్వరు. కానీ ప్రభుత్వ అంగన్వాడీల్లో పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రయివేటు బడి వద్దు.. అంగన్వాడి ముద్దు" అని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ విద్య పూర్తి చేసుకుని మొదటి తరగతిలో చేరుతున్న చిన్నారులకు విద్యారంభ ధ్రువపత్రాలను మంత్రి అందజేశారు. స్నేహ సంఘాల మాక్ పార్లమెంట్లో బాలికలు విద్య, ఆరోగ్యం, సైబర్ భద్రత, రవాణా, పాఠశాల మౌలిక వసతులు, మహిళా ఉపాధ్యాయుల నియామకం, సానిటరీ న్యాప్కిన్ల పంపిణీ తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ పథకాలపై సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా సీతక్క అసెంబ్లీలో చేసిన చర్చలు అధికారులను ఆలోచింపజేసేవని గుర్తుచేశారు. గ్రామస్థాయిలో బాలికలు తమ సమస్యలను ధైర్యంగా వ్యక్తపరిచే వేదికగా స్నేహ సంఘాలు నిలుస్తున్నాయని తెలిపారు.

మహిళల అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలు చదవడం, రాయడం నేర్చుకుని వేలిముద్రకు బదులుగా సంతకం చేసే స్థాయికి చేరుకున్నారని అధికారులు వెల్లడించారు.

కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, శాఖ డైరెక్టర్ శృతి ఓజా, పంచాయతీరాజ్ కమిషనర్ మరియు సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, స్నేహ సంఘాల సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు



## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు–

### సింగరేణిపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో చర్యలు

హైదరాబాద్, మే 30, (న్యూస్ పల్స్): తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక మలుపు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో తెలంగాణ భవన్ కేంద్రంగా హైడ్రామా సాగింది. తీవ్ర ఉద్రిక్తత మధ్య ఆయన్ని నాంపల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సింగరేణిని తగలబెట్టాలని, మిలిటెంట్ యాక్టివిటీ చేయాలని చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. దీంతో ఆయనపై పలు స్టేషన్స్‌లో కేసులు నమోదు అయ్యాయి. సింగరేణి బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన అరెస్టుకు దారి తీశాయి. సింగరేణిని తగులబెట్టండి... మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. డబ్బులు కావాలంటే ఆఫీస్‌లను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కామెంట్స్‌పై ఆనంద్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా 326(ఞ), 351(3), 353(1)(ఎ), తీ/లి 61(2)(జీ), ఃఔ॰4 ఖఆఖఖం వంటి కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మిలిటెంట్ వ్యాఖ్యలు చేసిన తర్వాత ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరిగింది. దీంతో బాల్క సుమన్ గత మూడు రోజులుగా తెలంగాణ భవన్‌నే తన ఆవాసంగా మార్చుకున్నారు. ఆయన బయటకు రాగానే అరెస్టు చేయాలని పోలీసులు వ్యూహం రచించారు. భవన్ వెలుపల భారీగా పోలీసులు మోహరించారు. లోపల బీఆర్ఎస్ కార్యకర్తలు, లాయర్లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీస్ గో బ్యాక్ అంటూ కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని బీఆర్ఎస్ లీగర్ సెల్ ప్రశ్నించగా, నాన్‌బెయిల్‌బుల్ కేసులు కాబట్టి నోటీసులు అవసరం లేదని పోలీసులు చెబుతున్నారు. అరెస్టుకు కొద్ది నిమిషాల ముందు బాల్క సుమన్ మీడియా ముందు తన గళాన్ని గట్టిగానే వినిపించారు. ప్రభుత్వం చేస్తున్న మోసాలను, సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలను ప్రశ్నిస్తున్నందుకు తనపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనపై 250కిపైగా కేసులు ఉన్నాయని, జైలుకు వెళ్లడం తనకు కొత్త కాదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి కుట్రపూరితంగా తనను జైలుకు పంపి పైశాచికానందం పొందాలని చూస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో వందల కోట్ల స్కాములు జరుగుతున్నాయని, వారసత్వ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని ఆయన దుయ్యబట్టారు.

# ఆ మూడు తప్ప... వైసీపీ టార్గెట్ 172



విజయవాడ, మే 30, వైసీపీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడుతోంది. నిన్న తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమన్వయకర్తలతో సమావేశం అయ్యారు జగన్మోహన్ రెడ్డి. ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలకు ఒప్పుకునేది లేదని.. ఏకంగా నియోజకవర్గ ఇన్చార్జిలపై వేటు పడుతుందని హెచ్చరించినంత పని చేశారు. అయితే అక్కడే ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు.. బాధ్యతలు చూస్తున్న తమపై కాదు.. ఆ కీలక నియోజకవర్గాలపై దృష్టి పెట్టండి అన్నట్టు అంతర్గత చర్చల్లో చెబుతున్నారు వైసీపీ నేతలు. ముఖ్యంగా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం, లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి, పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో కనీసం వైసిపి ఉనికి లేదు. నేతల జాడలేదు. ముందుగా అక్కడ పని చూడండి అన్నట్టు వైసిపి నేతల సూచన ఉంది. గత రెండేళ్లలో ఆ మూడు నియోజకవర్గాల్లో వైసిపి చేసిన కార్యక్రమం అంటూ లేకపోవడం విశేషం.వై నాట్ కుప్పం అంటూ సౌండ్ చేశారు వైసీపీ నేతలు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా కుప్పంను గెలిచేస్తాం అంటూ పెద్ద ఎత్తున ప్రకటనలు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటివారు పెద్దదిక్కుగా మారిపోయారు. తన పుంగనూరు విడిచిపెట్టి మరి కుప్పం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. భరత్ అనే నేతకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. చంద్రబాబును సొంత నియోజకవర్గంలో అడుగుపెట్టనీయలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క పదవి కూడా వదలకుండా అంతా తీసుకున్నారు. అభివృద్ధి పనులు కూడా పగబట్టి మరీ చేశారు. కానీ కుప్పం ప్రజలు మాత్రం మళ్లీ చంద్రబాబునే పట్టం కట్టారు. ప్రస్తుతం అక్కడ వైసిపి ఇన్చార్జిగా ఉన్న భరత్ జాడలేదు. వైసిపి కార్యక్రమాలు జరగడం లేదు. పట్టించుకునే నాథుడు కూడా అక్కడ లేడు.ఇక మంగళగిరి విషయానికి వస్తే లోకేష్ మానియా నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి లోకేష్ వినూత్న తరహాలో ముందుకు వెళ్తున్నారు. మంగళగిరి నియోజకవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారు. ఎంతలా అంటే ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా. 2019లో ఓడిపోయిన తర్వాత సొంత ఖర్చుతో అభివృద్ధి చేసి చూపించారు. ఇప్పుడేమో ప్రభుత్వపరంగా చేసి చూపిస్తున్నారు. గతంలో ఉన్న వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి జాడలేదు. మొన్న పోటీ చేసిన మహిళా నేత కనిపించడం లేదు. పైగా అక్కడ మాజీ మంత్రి ఒకరు లోకేష్ పట్ల అనుకూల ప్రకటనలు చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు లేవు. మొన్నటి ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు ముద్రగడ పద్మనాభం. అయితే ఓడించలేక తన పేరు మార్చుకున్నారు ముద్రగడ పద్మనాభ రెడ్డి గా. మరోవైపు మాజీ ఎమ్మెల్యే పెండ్యం దొరబాబు సైతం జనసేనలోకి వచ్చేసారు. పవన్ కళ్యాణ్ పై పోటీ చేసిన వంగా గీత ఆచూకీ లేదు. కనీసం అక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు లేవు. ఈ మూడు చోట్ల ముందు చూడండి.. తరువాత మాట్లాడండి అన్నట్టు ఉంది వైసీపీ నేతల వ్యవహార శైలి.మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. రెండు రోజుల క్రితం వైఎస్ జగన్ తో జరిగిన సమావేశంలో పాల్గొన్న కొడాలి నాని గుడివాడకు మాత్రం వెళ్లలేదు. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత కొడాలి నాని గుడివాడకు దూరమయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. గుండెకు శస్త్ర చికిత్స జరగడం కొడాలి నాని హైదరాబాద్ కు మాత్రమే పరిమితమయ్యారు. ఏదైనా పోలీస్ స్టేషన్ కు రావాల్సినప్పుడే గుడివాడకు వస్తున్నారు తప్పించి అంతకు మించి ఆయన ప్రత్యేకంగా గుడివాడ వచ్చి వైసీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనలేదు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంత వరకూ గుడివాడలో కార్యకర్తలతో భేటీ కూడా జరపలేదు.కొడాలి నాని మాత్రం గుడివాడలోని తన ముఖ్య అనుచరులతో టచ్ లోనే ఉన్నారు. హైదరాబాద్ లోనే ఎక్కువ కొడాలి నాని ఉంటున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో ఇప్పుడే రావడం అనవసరమని కొడాలి నాని భావిస్తున్నట్లుంది. గత ఎన్నికల్లో తన ఓటమిని జీర్ణించుకోలేని కొడాలి నాని తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినా ప్రజలు తనను ఓడించడంపై ఒకింత అసంతృప్తితో తొలుత ఉన్నప్పటికీ ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. గుడివాడ నియోజకవర్గంలోతొలి సారి ఓటమి పాలయిన తర్వాత గుడివాడకు పూర్తి దూరం పాటిస్తున్నారు. విజయవాడ వరకూ వచ్చి గుడివాడకు వెళ్లకపోవడం చర్చనీయాంశమైంది.2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి నాని ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళ్లు మంత్రిగా పనిచేశారు. కానీ ఇప్పుడు గుడివాడకు వచ్చినా చేసేదేమీ లేదని, ఎన్నికలకు ఏడాది ముందు వచ్చి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ నుంచి అనుమతి కూడా కొడాలి నాని తీసుకున్నట్లు తెలిసింది.

## కాబోయే అల్లుడికి ట్రాఫిక్ ఉల్లంఘనలా...

### ఇదేమి అంటూ ప్రశ్న

కాకినాడ, మే 30, ళ్లికాని అబ్బాయిలూ మీకో ముఖ్యమైన గమనిక.. మీకు పిల్లనివ్వబోయే మామ మీ ఉద్యోగం, ఆస్తి, అలవాట్ల గురించి మాత్రమే కాదు.. మీపై ట్రాఫిక్ చలానాలు ఉన్నాయో కూడా తెలుసుకుంటున్నారు. మీరు ఉంటున్నది నిజమే.. తాజాగా కాకినాడకు చెందిన ఓ వ్యక్తి తనకు కాబోయే అల్లుడి గురించి ఆరా తీస్తే.. అతడిపై ట్రాఫిక్ చలానాలు ఉన్నాయా, లేదా కూడా ఆరా తీశఆరు.సాధారణం ఆడపిల్లకు పెళ్లి సంబంధాలు చూసే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుంటారు. పెద్దవాళ్లు చెప్పినట్లుగా అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాల సంగతి పక్కన పెడితే.. అబ్బాయి గుణగణాలు, అలవాట్లు వంటి అంశాలను తెలుసుకునే ప్రయత్నం కచ్చితంగా చేస్తుంటారు. కొంతమంది అబ్బాయి జీతం ఎంత, ఆస్తి ఎంత అని కూడా ఆరా తీసేవాళ్లు ఉంటారు. తమ బిడ్డ భవిష్యత్ బావుండాలనే ఉద్దేశంతోనే అమ్మాయి తల్లిదండ్రులు ఇలా అబ్బాయి గురించి ఎంక్వైరీ చేస్తుంటారు. కానీ కాకినాడ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మాత్రం అలా కాదు.. తనకు కాబోయే అల్లుడి గురించి ఆరా తీసేందుకు.. విచిత్రంగా యువకుడు నడిపే బైక్, కారుపై ఏవైనా చలానాలు ఉన్నాయి అంటూ ఆరా తీశారు. నేరుగా సీఐ దగ్గరకు వెళ్లి కాబోయే అల్లుడి గురించి అడిగి తెలుసుకున్నారు.కాకినాడలోని రాయుడుపాలేనికి చెందిన ఓ వ్యక్తి కూతురికి పెళ్లి చేద్దామని ఓ సంబంధం చూశారు. ఈ క్రమంలో తనకు కాబోయే అల్లుడి గురించి తెలుసుకోవాలనుకున్నారు. కాకపోతే ఆయన ఆ యువకుడి గుణగణాలు తెలుసుకోవడంతో పాటుగా కాస్త వినూత్నంగా ఆలోచించారు. తనకు కాబోయే అల్లుడు ట్రాఫిక్ నిబంధనలు ఎలా పాటిస్తున్నాడా.. వాహనాలు ఎలా నడుపుతున్నాడో తెలుసుకోవాలనుకున్నారు. రెండు రోజుల కిందట కాకినాడ భానుగుడి దగ్గర విధుల్లో ఉన్న ట్రాఫిక్-2 సీఐ డి రామారావును ఆయన కలిశారు. తనకు కాబోయే అల్లుడికి ఓ కారు, ఓ బైక్ ఉందని.. వాటి రిజిస్ట్రేషన్ నంబర్ల వివరాలు సీఐకి ఇచ్చారు. ఈ రెండు వాహనాలపై ఏమైనా చలానాలు ఉన్నాయేమో చెక్ చేయాలని కోరారు. ఒకవేళ ఈ వాహనాలపై చలానాలు ఉంటే కనుక తన కుమార్తెను ఇచ్చి పెళ్లి చేయనని సీఐతో చెప్పారు. ఆయన చెప్పిన మాటతో సీఐ కూడా అవాక్కయ్యారు.సీఐ రామారావు వెంటనే స్పందించి.. ఇలా ఎందుకు చేస్తున్నారు, కాబోయే అల్లుడి వాహనాలపై చలానాల గురించి ఎందుకు ఆరా తీస్తున్నారని ఆయనను అడిగారు. తన భార్య చనిపోయిందని.. తనకు ఒక్కగానొక్క కుమార్తె ఉందన్నారు. ఆమెను అల్లారుముద్దుగా పెంచుకున్నానని.. ఆమెకు పెళ్లి చేసే సమయంలో, అన్నీ చూసుకోవాలి కదా అన్నారు. అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే ఆ అబ్బాయి చేతిలో పెట్టాలని అనుకుంటున్నానన్నారు. ఇలా ఆ తండ్రి కూతురిపై ఉన్న ప్రేమను వ్యక్తపరిచారు. తనకు కాబోయే అల్లుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా తాను భావిస్తానన్నారు. అప్పుడు తన కుమార్తెను బాగా చూసుకుంటాడని తనకు నమ్మకం ఉంటుందని సీఐ రామారావుతో చెప్పారు.వెంటనే సీఐ రామారావు కూడా చాలా పాజిటివ్‌గా స్పందించారు. ఆయన ఇచ్చిన రెండు నంబర్లతో చెక్ చేసి.. ఆ రెండు వాహనాలపై ఎలాంటి చలానాలూ లేవని చెప్పారు. దీంతో ఆయన చాలా ఆనందంగా అక్కడి నుంచి వెళ్లారు. కూతురి భవిష్యత్ కోసం ఒక తండ్రిగా చాలా గొప్పగా ఆలోచించారని.. ప్రతి ఒక్కరూ ఇలా ఆలోచిస్తే బావుటుందని సీఐ రామారావు అన్నారు. మొత్తం మీద కాకినాడకు చెందిన పెద్దాయన తన కూతురి భవిష్యత్ కోసం ఇంత దూరం ఆలోచించారా అంటూ చర్చించుకుంటున్నారు.

# మే నెలలో తలనీలాల రికార్డు




తిరుమల, మే 30, తిరుమలలో తలనీలాల సమర్పణలో ఏటికేడు కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. మే నెలలో గతంలో ఎన్నడూలేని విధంగా అత్యధిక మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో రికార్డు స్థాయిలో తలనీలాల సమర్పణ జరిగినట్లు తెలిపింది. అలాగే భక్తుల రద్దీకి అనుగుణంగా కళ్యాణకట్టల వద్ద ఏర్పాట్లు చేశామని.. పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది.తిరుమల శ్రీవారికి తలనీలాలు సమర్పించే భక్తుల సంఖ్య ప్రతీ సంవత్సరం పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే మే నెలలో కొత్త రికార్డులు నమోదు చేసింది. గత సంవత్సరాల కంటే 2026 మే నెలలో అత్యధిక మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం. ఈ నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీటీడీ ఏర్పాట్లు చేపట్టి, నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఇక ఈ ఏడాది మే నెలలో 14,43,063 మంది భక్తులు తిరుమల శ్రీవారికి తమ తలనీలాలు సమర్పించుకున్నారు. 2024 మే నెలలో 10,65,729 మంది భక్తులు, 2025 మేలో 10,18,370 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకుంటే.. ఈ ఏడాది మే నెల కొత్త రికార్డులు నమోదు చేసింది.మరోవైపు ఇటీవల వేసవి సెలవులు, వారాంతపు రద్దీతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. మే 18వ తేదీ నుంచి మే 23వ తేదీ వరకు వరుసగా ఆరు రోజుల పాటూ రోజూ 50 వేల మందికిపైగా భక్తులు తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరీ ముఖ్యంగా మే 23వ తేదీ ఒక్కరోజే 57,580 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తలనీలాల సమర్పణకు ఎక్కువ సమయం పట్టకుండా టీటీడీ ఏర్పాట్లు చేసింది.ప్రధాన కళ్యాణకట్ట సహా పీఏసీ-1, పీఏసీ-2, పీఏసీ-3, పీఏసీ-5, జీఎన్సీ, హెచ్‌వీసీ, సప్తగిరి, నందకం, కౌస్తుభం, శ్రీవేంకటేశ్వర, శ్రీ పద్మావతి విశ్రాంతి గృహాలతో పాటుగా మొత్తం 11 మినీ కళ్యాణకట్టలు భక్తులకు అందుబాటులో ఉంచినట్లు టీటీడీ తెలిపింది. మొత్తం 1152 మంది క్షురకులు, అందులో 269 మంది మహిళా క్షురకులు భక్తులకు సేవలు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఒక్కొక్కరు తమ 6 గంటల షిఫ్టులో 40 మందికి సేవ చేస్తారని తెలిపింది. మరోవైపు భక్తుల రద్దీకి అనుగుణంగా 250 మంది సిబ్బందికి అదనంగా విధులు కేటాయించినట్లు వెల్లడించింది.మరోవైపు తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులు కళ్యాణకట్టను అత్యంత పవిత్రంగా భావిస్తుంటారని.. అందుకే భక్తులకు ఇబ్బందులు కలగకుండా కళ్యాణకట్టలో పరిశుభ్రతకు పెద్దపీట వేసినట్లు టీటీడీ తెలిపింది. భక్తులకు కేటాయించే బ్లేడ్లు కూడా ముందుగా సోడియం సొల్యూషన్ లో ముంచి, డెటాయిల్‌తో శుభ్రపరుస్తున్నట్లు తెలిపింది. భక్తులు సమర్పించే తలనీలాలను ఎప్పటికప్పుడు సేకరించి భద్రపరుస్తున్నట్లు తెలిపింది. తలనీలాల సమర్పణ తర్వాత చందనం బిళ్లలు కూడా అందిస్తున్నట్లు వివరించింది.తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 ప్రతిపాదన గతంలోనే వచ్చింది.. కానీ ఈ ప్రతిపాదనను స్థానికులు వ్యతిరేకించడంతో ఆగిపోయింది. తాజాగా మరోసారి ఈ ప్రతిపాదన తెరపైకి రాగా.. టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. కొత్తగా క్యూ కాంప్లె?క్స్ నిర్మించడానికి స్థలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. తిరుమలలో సుపథం మార్గం దగ్గర కొన్ని ఇళ్లు ఉండేవి.. శ్రీవారి ఆలయాన్ని విస్తరిస్తున్న సమయంలో అక్కడున్న 84 కుటుంబాలను తరలించి ఆర్‌బీ సెంటర్‌లో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. అది కూడా 20 ఏళ్ల పాటూ లీజు కింద నామమాత్రపు అద్దెతో కేటాయించా.. ఆ గడువు ముగిసింది. ఆ ఇళ్లపై తమకు శాశ్వత యాజమాన్య హక్కు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. టీటీడీ అధికారుల్ని కలిసి ఈ అంశంపై విన్నవించినా ఒప్పుకోలేదు. కొంతమంది కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు.ప్రస్తుతం టీటీడీ ప్లాన్ చేస్తున్న వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3ని ఇదే స్థలంలో నిర్మించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ క్రమంలో ఆర్‌బీ సెంటర్‌లో ఉన్న స్థానికులు వారి సమస్యల్ని, డిమాండ్లను టీటీడీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి సభ్యులు ఈ అంశంపై స్థానికులతో మాట్లాడారు. టీటీడీ ఆలయ ఉన్నతాధికారులతో కూడా స్థానికులు సమావేశమయ్యారు. తమకు తిరుమల బాలాజీ నగర్‌లో ఇళ్లు కట్టించి ఇవ్వాలని.. అప్పుడు ఆర్‌బీ సెంటర్‌ను ఖాళీ చేస్తామన్నారు. అయితే టీటీడీ అధికారులు మాత్రం తిరుమల కాదు తిరుపతిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని వారితో చెప్పారు. టీటీడీలో ఉద్యోగాలతో పాటుగా తిరుమలలో షాపులు కేటాయించాలని డిమాండ్ చేయగా.. అధికారులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం అంశంపై టీటీడీ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## మద్యం స్కాంలో బుక్కైన విజయసాయి

నెల్లూరు, మే 30, ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఒకవైపు విచారణ చేపడుతుండగా.. సమాంతరంగా ఈడి కూడా దర్యాప్తు చేస్తోంది. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ మాజీ నేత విజయసాయిరెడ్డిని పిలిచి మరి విచారణ చేసింది ఈడి. ఏకంగా ఏడు గంటల పాటు విచారణ కొనసాగింది. విజయసాయిరెడ్డిని ఈడి విచారణ చేపట్టడం ఇది మూడోసారి. అయితే ఈసారి విజయసాయిరెడ్డి మొబైల్ ఫోన్ చుట్టూ విచారణ కొనసాగినట్లు సమాచారం. గతసారి ఈడి తనిఖీల సమయంలో విజయసాయిరెడ్డి వ్యక్తిగత ఫోన్ ను ఈడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా దర్యాప్తులో భాగంగా విజయసాయిరెడ్డి ఎదుట ఆ సెల్ ఫోన్ లో ఉన్న వివరాలను ఫోరెన్సిక్ నిపుణులు క్లోనింగ్ చేపట్టారు. ల్యాబ్ నివేదిక వచ్చిన వెంటనే మరోసారి విజయసాయిరెడ్డిని విచారించే అవకాశం ఉంది.దాదాపు 7 గంటల పాటు ఈడి ఎదుట ఉండిపోయారు విజయసాయిరెడ్డి. హైదరాబాదులోని ఈడీ కార్యాలయం వద్ద ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. దర్యాప్తు అనంతరం మీడియా ముందుకు వచ్చిన విజయసాయిరెడ్డి అసలు తనను విచారణ చేపట్టలేదని.. తన సమక్షంలో ఫోన్లో ఉన్న వివరాలను తీసుకున్నారని చెప్పుకొచ్చారు. ల్యాబ్ నివేదిక వచ్చిన వెంటనే మరోసారి సమన్లు జారీ చేసి తనను పిలిచే అవకాశం ఉందని విజయసాయిరెడ్డి స్వయంగా పేర్కొనడం విశేషం. అయితే ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదు అని.. మొత్తం వ్యవహారం నడిపింది రాజ్ కసిరెడ్డి అని.. ఈ విషయం ఎన్నిసార్లు అడిగినా చెబుతానని తేల్చి చెప్పారు విజయసాయిరెడ్డి.అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డి ఫోన్ కీలకంగా మారింది. ఐదేళ్లపాటు వైసీపీ హయాంలో విజయసాయిరెడ్డి ద్వారా జరిగిన లావాదేవీల లోగుట్టులు బయటపడే అవకాశం ఉంది

## జగన్ మూడో కూటమి వైపు చూపు....

కడప, మే 30, బిజెపి విషయంలో జగన్మోహన్ రెడ్డి స్టాండ్ మారుతున్నట్లు అర్థం అవుతోంది. ఢిల్లీ వర్గాల్లో సైతం ఇది చర్చకు దారితీస్తుంది. వరుసగా జరుగుతున్న పరిణామాలు చూస్తే జగన్మోహన్ రెడ్డి ఒక పక్కా ఆలోచనతో అడుగులు వేస్తున్నట్లు స్పష్టమౌతోంది. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పెంపును నిరసిస్తూ ఆందోళనలు, పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ ఓటమికి ఆయన విశ్లేషిస్తున్న కారణాలు.. భారతీయ జనతా పార్టీకి కోపం తెప్పిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బిజెపిని నమ్ముకుంటే రాజకీయంగా తనకు ఇబ్బందులు తప్పవని జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి బలంగా ఉన్న నేపథ్యంలో.. తనకు జాతీయస్థాయిలో ఏదో ఒక కూటమి అండ ఉండాలని ఆయన భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది ఢిల్లీ వర్గాల్లో. ఈ విషయం బిజెపి పెద్దల వరకు తెలియడంతో వారు సైతం జగన్మోహన్ రెడ్డి విషయంలో సాఫ్ట్ కార్నర్ విడిచి పెట్టే పరిస్థితి కనిపిస్తోంది.ఏపీలో



ప్రత్యేక ఓటరు సవరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. రాజకీయ ప్రత్యర్థుల ఓట్లను తొలగించడమే దీని వెనుక ఉన్న ఎత్తుగడ అని చెబుతున్నారు జగన్. బెంగాల్లో మమతా బెనర్జీ ఓటమికి ఓటరు జాబితా సవరణ కారణం అని తేల్చి చెప్పారు. తద్వారా బిజెపి గెలుపును తప్పుపట్టారు. ఎన్నికల సంఘం నిర్ణయాలను సైతం ఎత్తిచూపుతున్నారు. మొన్నటికి మొన్న డీజిల్ పెట్రోల్ ధర పెంపు పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. పశ్చిమ ఆసియా పరిణామాల క్రమంలో పెంపు అనివార్యం అని తెలిసి కూడా.. ఇలా ఆందోళనలు చేయడం ఏంటనేది బిజెపి పెద్దల ప్రశ్న. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి బిజెపితో కటీఫ్ చెప్పేందుకే నిర్ణయించినట్లు తెలుస్తోందిప్రస్తుతం ఏపీలో కూటమి బలంగా ఉంది. పైగా మూడు పార్టీల మధ్య సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో బిజెపిని నమ్ముకుంటే ఇబ్బందులు అని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్రమేపి కాంగ్రెస్ పెద్దలతో ఆయన రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్లు కూడా ప్రచారం ఉంది. తమిళనాడులో విజయ్ గెలుపుతో దక్షిణాది రాష్ట్రాల్లో ఒక ప్రత్యేక రాజకీయ శక్తిగా అవతరించాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే జగన్మోహన్ రెడ్డి వైఖరిలో వచ్చిన ఈ మార్పుతో బిజెపి పెద్దలు సైతం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. వైసిపి తో పాటు జగన్ విషయంలో సాఫ్ట్ కార్నర్ తగ్గించుకోవాలని పెద్దలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కృష్ణా , విజయనగరం రైతులకు జపాన్ ఎఫెక్ట్...

విజయవాడ, మే 30, భారత మామిడి పండ్లపై జపాన్ ప్రభుత్వం విధించిన తాజా నిషేధం ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా, ఖమ్మం విజయనగరం జిల్లాల మామిడి రైతులకు మరియు ఎగుమతిదారులకు పెద్ద షాక్‌గా మారింది. ఏపీలో అత్యధికంగా పండే, ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉన్న 'బంగినపల్లి' రకం మామిడి కాయల ఎగుమతులపై ఈ నిర్ణయం కోలుకోలేని దెబ్బ తీయనుంది. జపాన్ మార్కెట్‌లో ఏపీ మామిడి పండ్లకు చాలా ఎక్కువ ధర లభిస్తుండటంతో, ఈ నిషేధం వల్ల ఇక్కడి వ్యాపారులు, రైతులు కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.నిజానికి ఏపీ నుండి జపాన్‌కు మామిడి కాయలను ఎగుమతి చేసే ముందు నాణ్యతా ప్రమాణాల కోసం వాటికి వేపర్ హీట్ ట్రీట్మెంట్ చేయడం తప్పనిసరి. అయితే, ఉత్తరప్రదేశ్‌లోని ఒక ట్రీట్మెంట్ ప్లాంట్‌లో క్వారంటైన్ నిబంధనలు, పురుగుల నివారణ ప్రక్రియల్లో లోపాలు ఉన్నట్లు జపాన్ ఫుడ్ అఫీషియల్స్ గుర్తించారు. జపాన్ దేశం పండ్ల ఈగల విషయంలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తుంది. ఒక ప్రాంతంలో లోపం జరిగినా, దాని ప్రభావం దేశవ్యాప్త ఎగుమతులపై పడటంతో ఏపీలోని అత్యాధునిక ప్యాక్ హౌస్‌ల ద్వారా ఎగుమతి చేసే రైతులు కూడా ఇప్పుడు నష్టపోవాల్సి వస్తోంది.ఈ ఏడాది ఇప్పటికే ఏపీలోని మామిడి రైతులకు వాతావరణం ఏమాత్రం కలిసిరాలేదు. ఎల్ నినో ప్రభావం వల్ల మార్చి, ఏప్రిల్ నెలల్లో నమోదైన విపరీతమైన ఎండలు, అకాల వాతావరణ మార్పుల కారణంగా పూత ఎండిపోయి, కాయ రాలిపోయి ఇప్పటికే 60 శాతం పైగా పంట నష్టం వాటిల్లింది. దిగుబడి తగ్గి కష్టాల్లో ఉన్న రైతులకు, అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర దక్కుతుందనే ఆశ ఉండేది. కానీ కచ్చితంగా సీజన్ పీక్ స్టేజ్‌కు చేరే సమయంలో జపాన్ ఈ నిషేధాన్ని విధించడం ఏపీ మామిడి రైతులకు గోరుచుట్టుపై రోకటిపోటులా మారింది.ఇప్పుడు ఏపీ ఎగుమతిదారులు భయపడుతున్న మరో ముఖ్యమైన అంశం ఏంటంటే.. జపాన్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా భారతీయ క్వాలిటీ కంట్రోల్ సిస్టమ్స్‌పై నమ్మకం తగ్గే అవకాశం ఉంది. జపాన్ బ్యాన్‌ను చూసి ఏపీ మామిడిని భారీగా దిగుమతి చేసుకునే ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలు లేదా గల్ఫ్ దేశాలు కూడా తనిఖీలను కఠినతరం చేస్తే ఏపీ మామిడి మార్కెట్ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉంది. ఏపీ ప్రభుత్వం, అపెడా అధికారులు తక్షణమే స్పందించి కేంద్రంతో మాట్లాడి, ఈ సాంకేతిక లోపాలను సవరించి జపాన్‌తో మళ్లీ చర్చలు జరపాలని రైతులు కోరుతున్నారు.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం, ముగ్గురు మృతి

కర్నూలు ,ఆదోని మండలం పాండవగల్లు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పాండవగల్లు నుంచి గనేకల్ గ్రామానికి బైక్పై వెళ్తున్న ఇద్దరు యువకులను, ఆదోని నుంచి కౌతాళం వెళ్తున్న ఆటో ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఆటోలో ప్రయాణిస్తున్న మరోవ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

# ఢిల్లీకి చేరిన తెలంగాణ పంచాయితీ

హైదరాబాద్, మే 30, (న్యూస్ పల్స్) కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికలలో కేవలం కేరళ రాష్ట్రంలో మాత్రమే అధికారంలోకి వచ్చింది. తమిళనాడు రాష్ట్రంలో అధికార పక్షంలో ఒక భాగమైంది. కీలకమైన పశ్చిమ బెంగాల్లో.. అస్సాంలో.. చిన్న రాష్ట్రమైన పుదుచ్చేరిలో అధికారాన్ని దక్కించుకోలేకపోయింది. కనీసం చెప్పుకునే స్థాయిలో శాసనసభ స్థానాలను దక్కించుకోలేకపోయింది.క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇప్పుడు వచ్చే వాళ్ళతో.. పోయే వాళ్లతో అత్యంత రద్దీగా ఉంది. రాహుల్ గాంధీ కూడా మల్లికార్జున కార్గే.. వేణుగోపాల్ రెడ్డి వంటి వారితో నిత్యం సమావేశాలు పెడుతున్నారు. ఏం జరిగి ఉంటుంది.. ఏం జరుగుతోంది అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నప్పుడే.. తెలంగాణ నేతలు అక్కడ కనిపిస్తున్నారు. కొద్దిరోజుల వరకు సాగిన కర్ణాటక పంచాయతీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావడంతో ముగిసింది. ఇప్పుడు మళ్లీ తెలంగాణ పంచాయతీ ప్రారంభమైంది. అలాగని తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు జరగడం లేదు. రేవంత్ రెడ్డి స్థానంలో కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుకోవడం లేదు.కాకపోతే కొంతమంది మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు.. తమ శాఖలలో పిచ్చిపిచ్చి పనులు చేస్తున్నట్టు అధిష్టానానికి నివేదిక అందింది. ఇటీవల మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీకి ఈ విషయాన్ని చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో అధిష్టానం కొన్ని శాఖలలో ప్రక్షాళన చేయాలని భావించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకుడు వెంటనే ఢిల్లీ చేరుకున్నారు. మంత్రులుగా ప్రమోషన్ సాధించాలి అనుకునేవారు రాహుల్ గాంధీ ప్రాపకం కోసం పాకులాడుతున్నారు.వారిలో ఇప్పటికే గడ్డం ప్రసాద్ తనకు మంత్రి పదవి కేటాయించాలని రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించిన తెలుస్తోంది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వంటి వారు తమకు మంత్రి పదవులు ఇవ్వాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తోంది. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కూడా తనకు మంత్రి పదవి ఇవ్వాలని రాహుల్ గాంధీని కోరినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ముఖ్యమంత్రిపై నేరుగా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా మాట్లాడుతున్నారు.మంత్రివర్గ ప్రక్షాళన జరుగుతుందని వార్తలు వస్తున్నా నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డి రాహుల్ గాంధీ నివాసంలో గాని.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాని కనిపించడం లేదు. ఇంతవరకు విజ్ఞప్తులు అందించినట్టు కూడా సమాచారం అందడం లేదు. అంటే మంత్రివర్గ విస్తరణ ఉంటుందా.. లేక మీడియాకు కాంగ్రెస్ పార్టీ లీకలు ఇస్తోందా.. అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై మరింత స్పష్టత రావాలంటే మరికొంత సమయం పడుతుందని పొలిటికల్ ఎక్స్పర్ట్స్ అంటున్నారు.తెలంగాణ కాంగ్రెస్ మంత్రుల్లో సఖ్యత లేదు. ఎవరి పని వారే చేసుకుంటున్నారు. ప్రత్యర్థి పార్టీలు చేసే విమర్శలకు సయితం కనీసం మంత్రులు స్పందించడం లేదు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఇందరు మంత్రులు ఉన్నప్పటికీ ఇద్దరో, ముగ్గురో విపక్షాల విమర్శలకు స్పందిస్తున్నారు. అసలు బీఆర్ఎస్, బీజేపీలకు కౌంటర్ ఇచ్చే మంత్రి కేబినెట్ లో కనిపించడం లేదన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. ఏదైనా ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలే కాని,

మంత్రులు ఎవరూ తమకు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా మంత్రుల తీరులో మార్పు లేదు. వారి మౌనం ఎందుకన్నది ఎవరకి? అర్థం కాకుండా ఉంది.తెలంగాణ సంస్కృతిఎక్కడైనా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే వెంటనే మంత్రులు ధీటుగా సమాధానమిస్తారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం విభిన్నమైన పరిస్థితి. ఎవరి శాఖ వారిదే. తమ శాఖపై వచ్చిన ఆరోపణలను మాత్రమే వారు ఖండిస్తున్నారు. అదీ తప్పనిసరి పరిస్థితుల్లో కౌంటర్ ఇస్తున్నారు. ధాన్యం సేకరణపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నప్పటికీ ఎవరూ స్పందించ లేదు. మరొకవైపు హరీశ్ రావు తాము అధికారంలోకి వస్తే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామన్న వ్యాఖ్యలను కూడా శ్రీధర్ బాబు మినహా మరెవరూ ఖండించకపోవడాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేస్తున్నారు. మంత్రుల మధ్య సమన్వయం లేకపోవడమే కారణమని అంటున్నారు.మరొకవైపు మంత్రుల్లో ఏదో తెలియని అసంతృప్తి కూడా ఉందన్న ప్రచారం పార్టీలో జరుగుతుంది. గాంధీ భవన్ కు వచ్చే మంత్రుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరు మాత్రమే యాక్టివ్ గా కనిపిస్తున్నారు. మిగిలిన వారు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి వెంకరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ వంటి సీనియర్ నేతలు కూడా మూగనోము పట్టడం ఎందుకన్న ప్రశ్న ఇప్పుడు కాంగ్రెస్ నేతలను వేధిస్తుంది. మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మరింత ఊపందుకుంది. ప్రభుత్వంపై వచ్చే విమర్శలను సమిష్టిగా ఎదుర్కొని సరైన కౌంటర్ ఇవ్వాల్సిన మినిస్టర్లు మౌనం వహించడంపై చర్చ జరుగుతుంది.

# ఉగ్ర కుట్ర భగ్నం..

### పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు



న్యూ ఢిల్లీ, దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.అణుకేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారం నడుమ అక్కడి పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నిఘా వర్గాల, కేంద్ర పారామిలిటరీ దళాలతో సమన్వయంతో అన్ని జిల్లా యూనిట్స్ హైఅలర్ట్‌లో ఉంటున్నాయి. ఇక గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో పోలీసులు వైట్ కాలర్ ఉగ్రవాదంపై కూడా గట్టి నిఘా పెట్టారు.

# గ్రీన్‌కార్డ్ నిబంధనల విషయంలో అమెరికా యూటర్న్

అమెరికా లో శాశ్వత నివాస హక్కు నిబంధనల విషయంలో అమెరికా యూటర్న్ తీసుకుంది. గ్రీన్‌కార్డ్ దరఖాస్తు ప్రక్రియ జరుగుతున్న సమయంలో వలసదారులు యూఎస్ ను విడిచి వెళ్లాల్సిన అవసరం లేదని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తాత్కాలిక వలసదారులు గ్రీన్‌కార్డ్ దరఖాస్తులు సమర్పించడానికి స్వదేశానికి వెళ్లాల్సి ఉంటుందని అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మే 21న చేసిన ప్రకటన గందరగోళానికి దారితీసింది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చిందిాజా ప్రకటనలో డీహెచ్ఎస్ స్పందిస్తూ.. ఇదేమీ విస్తృతస్థాయి విధాన




మార్పేమీ కాదని వెల్లడించింది. దరఖాస్తుదారుడు గ్రీన్‌కార్డు ప్రక్రియను అమెరికాలో ఉండి పూర్తి చేయాలా..? స్వదేశానికి వెళ్లాలా..? అన్నదానిని ఇమిగ్రేషన్ అధికారి నిర్ణయిస్తారని తెలిపింది. ఇది ఎప్పటి నుంచో అమల్లో ఉన్న నిబంధనే అని పేర్కొన్నది. ఇమిగ్రేషన్ అధికారులకు ఆ విచక్షణాధికారాన్ని గుర్తుచేయడమే మే 21న ఇచ్చిన మార్గదర్శకాల ఉద్దేశమని వివరించింది. శాశ్వత నివాసం కోరుతున్న వలసదారుల దరఖాస్తుల పరిశీలన జరుగుతున్న సమయంలో కూడా వారు యూఎస్‌లో ఉండేందుకు అనుమతి ఉంటుందని స్పష్టంచేసింది.వీసా ఓవర్‌స్టేలు, ఇమిగ్రేషన్‌కు సంబంధించిన ఇతర ఆందోళనలను మాత్రం తాము పరిగణనలోకి తీసుకుంటామని సూచనప్రాయంగా వెల్లడించింది. డీహెచ్ఎస్ వివరణ ఇచ్చినప్పటికీ.. ఎలాంటి పరిస్థితుల్లో గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులు యూఎస్‌ను విడిచి వెళ్లాల్సిన అవసరం ఉంటుందో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. దాంతో ఈ వ్యవహారంపై వలసదారుల్లో పలు ప్రశ్నలు మిగిలేఉన్నాయి.

# మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు అప్ గ్రేడ్ కావాలి-హరీష్ రావు

సిద్దిపేట,సిద్దిపేటలో ఫోటోగ్రాఫర్ల కోసం ఏర్పాటు చేసిన వెడ్డింగ్ ఫోటోగ్రఫీ బిజినెస్ వర్క్ షాప్ కు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.హరీష్ రావు మాట్లాడుతూ వంద మాటలు చెప్పలేని భావాన్ని, సారాంశాన్ని ఒక అద్భుతమైన ఫోటో చెబుతుంది. ఫోటోగ్రఫీకి సమాజంలో అంతటి గొప్ప విలువ ఉందని అన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ మారి ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్లు వచ్చాయి. ఫంక్షన్లలో అందరూ సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటున్నప్పటికీ.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ వృత్తికి ఉన్న డిమాండ్ ఎప్పటికీ తగ్గదు, దానికి ఎప్పుడూ మంచి భవిష్యత్తు ఉంటుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి



కొత్త టెక్నాలజీలు వస్తున్న తరుణంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, రాజకీయ నాయకులు సైతం ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ అవుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు కూడా తమ నైపుణ్యాలను అప్గ్రేడ్ చేసుకోవాలి, లేకపోతే వెనుకబడిపోతారు. మీ నైపుణ్యాలను పెంచేందుకు ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సిద్దిపేటలోని కోమటి చెరువు, రంగనాయక సాగర్ వంటి సుందరమైన ప్రాంతాలు ఇప్పుడు ఫోటోషూట్లకు కేరాఫ్ అడ్రస్గా మారి, ఎప్పుడూ కళకళలాడుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో మార్కెట్లో డబ్బుల చెలామణి ఆగిపోయింది. రియల్ ఎస్టేట్ పడిపోవడంతో ప్రజల చేతుల్లో డబ్బు లేక శుభకార్యాల ఖర్చులు బాగా తగ్గించుకుంటున్నారు. దీనివల్ల ఫోటోగ్రాఫర్లకు వచ్చే గిరాకీ, ఆదాయం కూడా సగానికి పడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వ స్థలం ఇచ్చి, ప్రభుత్వ నిధులతో ప్రత్యేకంగా ఒక భవనం నిర్మించిన ఏకైక ప్రాంతం మన సిద్దిపేట మాత్రమే. ఆ భవనానికి సంబంధించి మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను కూడా త్వరలో పూర్తి చేసి, పూర్తిగా వినియోగంలోకి తీసుకొస్తాము. ఫోటోగ్రాఫర్లకు ఉచిత ఓపీ సేవలు అందించే ఉద్దేశంతో హెల్త్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషకరం. ఈ కష్టకాలం పోయి ఫోటోగ్రాఫర్లకు మళ్లీ మంచి రోజులు రావాలని, వ్యాపారం బాగా జరిగి మీరంతా ఆర్థికంగా స్థిరపడాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# నలుగురు డిప్యూటీ సీఎంలకు డీకే విముఖత.. మంత్రివర్గంలో వీరికి ఛాన్స్

బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనతో విభేదించినట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన నిర్ణయాన్ని ఆయన కేంద్ర అధిష్ఠానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడం వల్ల పార్టీ శ్రేణులో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది.సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడంతో కర్ణాటకలో అధికార పంపకాలకు సంబంధించిన ఒప్పందంపై చాలాకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరపడింది. జూన్ 3న డీకే శివకుమార్.. కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఏర్పాటు, పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు కూడా సాగిస్తోంది. ఈ నేపథ్యంలో కీలకమైన కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ (సీఎల్‌పీ) సమావేశం శనివారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో సీఎల్‌పీ నేత ఎన్నిక జరుగుతుంది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తుమకూరు నుంచి నేరుగా సీఎల్‌పీ సమావేశానికి రానున్నారు. ఇటీవలే కన్నుమూసిన మాజీ మంత్రి కె.వెంకటరమణప్పకు నివాళులర్పించేందుకు ఆయన తుమకూరు వెళ్లారు.జూన్ 3న డీకే శివకుమార్‌తో పాటూ కొద్ది మంది మంత్రులే ప్రమాణస్వీకారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నారు. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. కర్ణాటక అసెంబ్లీలో 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలుంటుంది.మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. వారిలో ఎంబీ పటేల్, జి.పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు.



# ఇరాన్‌తో తాత్కాలిక ఒప్పందంపై సంతకం చేయని ట్రంప్..!



పశ్చిమాసియా లో యుద్ధ సంక్షోభం ఇప్పుడప్పుడే ముగిసేలా కనబడటం లేదు. ఇరాన్ తో కాల్పుల విరమణ పొడిగింపు, హర్మూజ్ జలసంధి లో దిగ్బంధనం ఎత్తివేతకు సంబంధించిన తాత్కాలిక ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయలేదు. దాంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చినట్లయ్యింది. ఇరాన్ తో తాత్కాలిక ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు శ్వేతసౌధం సిచ్యువేషన్ రూమ్‌లో ట్రంప్ తన సలహాదారులతో సమావేశమయ్యారు.దాదాపు రెండు గంటలపాటు వారు సమావేశమయ్యారు. అయినప్పటికీ ఒప్పందంపై ఎలాంటి పురోగతి లేదు. ఈ డీల్‌పై సంతకం చేయకుండానే ట్రంప్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ పరిణామాలపై వైట్‌హౌస్ అధికారి మాట్లాడుతూ.. ఇరాన్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా అది అమెరికా (జూం) కు మేలు చేసేదిగా ఉండాలని, టెహ్రాన్‌పై విధించే ఆంక్షలు, నిబంధనలపై ట్రంప్ సంతృప్తి చెందాలని అన్నారు. ఆ తర్వాతే అధ్యక్షుడు డీల్‌పై సంతకం చేస్తారని ఈ సందర్భంగా ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదని పేర్కొన్నారు. మరోవైపు డీల్ విషయంపై అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ తెలిపారు. ఇంకా తుది ఒప్పందం ఖరారు కాలేదన్నారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఇరాన్‌తో యుద్ధం తిరిగి ప్రారంభించే సత్తా అగ్రరాజ్యానికి ఉందన్నారు. తమ ఆయుధ నిల్వలు నిండుగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా కీలక పోస్టు పెట్టింది. పశ్చిమాసియాలో తమ దళాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపింది. దాంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అనే ఆందోళన నెలకొంది.

# అర్హులైన రైతులకు త్వరలో పాస్ పుస్తకాలు : జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



ఎర్రుపాలెం, మే 30 : ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో శనివారం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి రైతులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో జమలాపురం రెవెన్యూ సర్వే నంబర్ 58 పరిధిలో సాగు చేస్తున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందని రైతుల సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. రైతుల వద్ద ఉన్న పాత పాస్ పుస్తకాలు, ఇతర ఆధార పత్రాలతో పాటు రెవెన్యూ శాఖ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్, అర్హులైన రైతుల వివరాలను సేకరించి నివేదిక పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కొత్త పాస్ పుస్తకాలు అందని అర్హులైన రైతులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు త్వరలోనే పాస్ పుస్తకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఎలిజబెత్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచులు బండ్ల రాణి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, ఆర్ఐ రవికుమార్, నాయకులు గుడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, బండ్ల ఆత్మ ప్రసాద్, కర్నాటి సుధాకర్ రెడ్డి, శీలం వరప్రసాద్, పిట్టల శివయ్య రైతులు పాల్గొన్నారు.

# అవసరమైతే ఆపరేషన్ సింధూర్ 2.0కు సైనిక దళాలు సిద్ధం: ఆర్మీ చీఫ్

న్యూఢిల్లీ: ఒకవేళ అవసరమైతే ఆపరేషన్ సింధూర్ 2.0 చేపట్టేందుకు సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నట్లు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. ఆధునిక యుద్ధ రీతుల్లో ఆరితేరేందుకు త్రివిధ దళాలు సన్నద్ధం అవుతున్నాయని ఆయన అన్నారు. భూమి, ఆకాశం, సముద్రంలో అత్యాధునిక రీతిలో సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటున్నట్లు చెప్పారు. పుణెలో జరిగిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉద్రిక్తల పరిస్థితులు తాత్కాలికంగా అదుపులో ఉన్నా.. కానీ రాబోయే దశకు చెందిన యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు త్రివిధ దళాలు భీకరంగా రెఢీ అవుతున్నట్లు ఆయన చెప్పారు.భవిష్యత్తులో జరగబోయే యుద్ధాలు కేవలం సంప్రదాయ రీతికే పరిమితం కావు అని, సైబర్.. ఎలక్ట్రోమ్యాగ్నటిక్, కాగ్నిటివ్ డోమెయిన్లలోనూ యుద్ధ ప్రభావం ఉంటుందని ఆర్మీ చీఫ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ తన సత్తా చాటిందన్నారు. సైనిక దళాలు చాలా కచ్చితత్వంతో అటాక్ చేయగలవని నిరూపించామన్నారు. యుద్ధ క్షేత్రంలో జరుగుతున్న మార్పుల పట్ల ఆర్మీ జాగ్రుతతో ఉందని, భవిష్యత్తుకు తగ్గట్లుగా అన్ని దళాలు ఆధునిక విధానంలో సమాయత్తం అవుతున్నాయని అన్నారు. మార్పుల్లో భాగంగా దివ్యాస్త్ర బ్యాటరీలు, శక్తిమాన్ రెజిమెంట్స్, భారత్ బెటాలియన్స్‌తో పాటు ఇతర టెక్నాలజీ ఆధారిత సైన్యాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు.అన్ని అకాడమీల్లో డ్రోన్ల వినియోగంపై శిక్షణ జరుగుతోందన్నారు. ఎన్డీఏ శిక్షణా కేంద్రంలో భారీ డ్రోన్లు, సిములేటర్లతో ఎన్డీఏ క్యాడెట్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంలోనూ ముందంజలో ఉన్నట్లు జనరల్ ద్వివేది తెలిపారు.

# ప్రాంతీయ పార్టీల్లో ఆంధ్రానే టాప్

న్యూఢిల్లీ, మే 30, (న్యూస్ పల్స్)దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలకు సంబంధించి ఆదాయాల లెక్కలు ఆసక్తికరంగా మారాయి. 36 ప్రాంతీయ పార్టీలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం.. గత ఆర్థిక సంవత్సరం 2023-2024తో పోలిస్తే 51.57 శాతం తగ్గింది. ఆసక్తికరంగా 21 పార్టీలు ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేయడం విశేషం. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ రిపోర్ట్ ద్వారా ఆసక్తికర విషయాలు తెలిశాయి. 2024-25కు సంబంధించి 67 గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలు ఉంటే.. వాటిలో 36 పార్టీలకు సంబంధించి ఆడిట్ వివరాలు వెల్లడించారు.2024-2025లో 36 ప్రాంతీయ పార్టీలకు రూ.1,192 కోట్ల ఆదాయం రాగా.. వీటిలో రూ.1,433 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రాంతీ పార్టీలు వచ్చిన ఆదాయం కంటే రూ.241 కోట్లు (20.13%) ఎక్కువ ఖర్చు చేయడం విశేషం. టీడీపీకి 2024-2025లో రూ.228.31 కోట్ల ఆదాయం వచ్చింది. వీటిలో రూ.120 కోట్లు రుసుము, చందాల రూపంలో వచ్చాయి.. విరాళాలుగా రై.85.20 కోట్లు.. బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ రూ.23.02 కోట్లు.. అలాగే మరో రూ.0.05 కోట్లు వచ్చినట్లు తెలిపారు. రెండో స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ రూ.219.35 కోట్లతో ఉంది, మూడో స్థానంలో వైసీపీ రూ.140.38కోట్లు, బీఆర్ఎస్ రూ.123.67 కోట్లు, బీజేడీ రూ.110.13 కోట్లు, ఏఐడీఎంకే రూ.86 కోట్లు, జనసేన రూ.64 కోట్లు ఆదాయం వచ్చింది.వైఎస్సార్‌సీపీకి రూ.140.05 కోట్లు విరాళాల రూపంలో, ఐటీ రీఫండ్ రూ.18 లక్షలు, డిపాజిట్లపై వడ్డీగా రూ.14 లక్సలు.. ఇతర మార్గాల్లో రూ.27వేలు వచ్చినట్లు తెలిపారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లపై వడ్డీగా రూ.107.96 కోట్లు, చందాలు-రూ.15.09 కోట్లు, ఐటీ రిఫండ్‌పై వడ్డీగా రూ.13 లక్షలు, ఇతర మార్గాల్లో రూ.48 లక్షల ఆదాయం వచ్చింది. జనసేన పార్టీకి మొత్తం రూ.64 కోట్లలో సభ్యత్వ రుసుం కింద రూ.59.62 కోట్లు, డిపాజిట్లపై వడ్డీ కింద రూ.4.48 కోట్లు వచ్చాయి. 2023-24లో 36 పార్టీలకు రూ.2,463.17 కోట్ల ఆదాయం వస్తే.. 2024-25లో రూ.1,192.94 కోట్లకు తగ్గిందని లెక్కలు

### ఆదాయంలో టీడీపీ ఖర్చులో వైసీపీ

చెబుతున్నాయి. బీఆర్ఎస్‌కు ఆదాయం రూ.561 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్-రూ.427 కోట్లు, బీజేడీ- రూ.187 కోట్లు, ఆర్జేడీ- రూ.72 కోట్లు, టీడీపీకి-రూ.56 కోట్లు, వైఎస్సార్‌సీపీకి-రూ.50 కోట్ల మేర తగ్గింది.ఆసక్తికరంగా అన్నా డీఎంకేకు ఆదాయం రూ.39 కోట్లు, ఎంఎన్ఎస్-రూ.37 కోట్లు, జనసేన- రూ.24 కోట్లు, జేఎంఎం-రూ.21 కోట్లు, జేడీయూ- రూ.16 కోట్లు, సీపీఐ ఆదాయం రూ.10 కోట్ల మేర పెరిగింది. వైఎస్సార్‌సీపీ 2024-2025లో వైఎస్సార్‌సీపీ రూ.340 కోట్లు, బీజేడీ రూ.288 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్ రూ.227 కోట్లు, బీఆర్ఎస్ రూ.180 కోట్లు, సమాజ్‌వాదీ రూ.74 కోట్లు, టీడీపీ రూ.61.33 కోట్లు, జనసేన పార్టీ రూ.56.94 కోట్లు ఖర్చు చేశాయి. ఓవరాల్‌గా ప్రాంతీయ పార్టీల్లో ఆదాయంలో టీడీపీ రూ.228 కోట్లు, ఖర్చులో వైఎస్సార్‌సీపీ రూ.340 కోట్లు తొలి స్థానాల్లో నిలిచాయి.మేళ్ల డబ్బులేనా... వైసీపీకి ఆదాయం 140 కోట్లు ఉన్నప్పటికీ.. ఆ స్థాయిలో ఖర్చుపెట్టడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఏకంగా 340.20 కోట్లు ఖర్చు ఎలా సాధ్యమైందో అర్థం కావడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆదాయానికి మించి చేసిన ఖర్చును.. ఎలా భర్తీ చేస్తారని.. ఇది ఎలా సాధ్యమవుతుందని టిడిపి నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చిన ఆదాయాన్ని తక్కువ చేసి చూపించారా.. చేసిన ఖర్చును ఎక్కువ చేసి చూపించారా.. ఖర్చుకు.. వచ్చిన ఆదాయానికి లంకె కుదరకపోవడం ఏంటని ఆర్థిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు.అధికారంలో ఉన్నప్పుడు వైసిపికి భారీగా విరాళాలు వచ్చాయి. ఇందులో కొన్ని కాంట్రాక్టు సంస్థలు భారీగా ఆ పార్టీకి విరాళాలు సమర్పించాయని తెలుస్తోంది. వచ్చిన వాటిల్లో కొన్ని విరాళాలు మాత్రమే వైసిపి చూపించిందని.. మిగతా వాటిని దాచిందని టిడిపి నేతలు అంటున్నారు. పైగా ఖర్చు విషయంలో కూడా వైసిపి చెప్పిన సమాచారానికి పొంతనలేదని టిడిపి నేతలు విమర్శిస్తున్నారు.

తమ పార్టీ దేశంలోనే రిచెస్ట్ రీజినల్ పార్టీగా నిలిచిందని వారు చెబుతున్నారు. 228.31 కోట్ల ఆదాయం ఉన్నప్పటికీ.. ఖర్చు కూడా దానికి తగ్గట్టుగానే ఉందని.. ఆదాయానికి మించిన ఖర్చు తాము చేయలేదని.. కానీ వైసీపీకి ఇది ఎలా సాధ్యమైందో అర్థం కావడం లేదని టిడిపి నేతలు ప్రశ్నిస్తున్నారు.వైసిపికి ఈ స్థాయిలో ఆదాయం వచ్చి.. ఖర్చు అంతకు మించిన స్థాయిలో ఉన్నప్పటికీ.. దీనికి సంబంధించిన ఒక వార్తను కూడా ఆ పార్టీ మీడియా విభాగం పబ్లిష్ చేయలేదని.. దీనినిబట్టి ఏం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని టిడిపి నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి ఆర్థిక వ్యవహారాలకు పాల్పడే వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధికారంలో ఉన్నప్పుడు ఏ స్థాయిలో దోచుకుని ఉంటారో అర్థం చేసుకోవచ్చని టిడిపి నేతలు వివరిస్తున్నారు. బహుశా దేశంలో ఇటువంటి ఆర్థిక వ్యవహారాలకు పాల్పడే రీజినల్ పార్టీలలో వైసిపి ప్రథమ స్థానంలో ఉంటుందని.. ఆ పార్టీ రికార్డును ఏ పార్టీ కూడా చెరిపి వేయలేదని టిడిపి నేతలు వ్యంగ్యంగా విమర్శిస్తున్నారు.

# డికె పదవీ స్వీకారానికి సిద్ధం




నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం.. ఎన్నో ఆటుపోట్లు, మరెన్నో విజయాలు.. పార్టీకి ట్రబుల్ షూటర్గా, ప్రత్యర్థులకు 'కనకపుర బండ'గా పేరుపొందిన ఒక క్షేత్రస్థాయి నాయకుడు ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయనే కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయానికి సమర్పించారు. దీంతో డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధమైంది. అయితే ఈ స్థాయికి చేరడానికి ఆయన ప్రయాణం పూలపాన్పు కాదు. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై 'అపజయం ఎరుగని నేత'గా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో 'ట్రబుల్ షూటర్' అనే పేరు స్థిరపడింది. అయితే, ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తిహార్ జైలులో గడపాల్సి వచ్చింది

# ఒక్కసారిగా పెరిగిన కాఫీ డే షేర్లు

బెంగళూరు, మే 30, (న్యూస్ పల్స్)కర్ణాటక రాజకీయాల్లో చోటుచేసుకున్న తాజా పరిణామాలు స్టాక్ మార్కెట్‌పై ఊహించని ప్రభావాన్ని చూపించాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా వార్తల నేపథ్యంలో ప్రముఖ కాఫీ చైన్ సంస్థ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ షేర్లు ఏకంగా 20 శాతం వరకు ఎగసిపడి అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోవడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా కొత్త సమీకరణాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాల నేపథ్యంలో ఆయన రాజీనామా చేసినట్లు వార్తలు రావడంతో.. తదుపరి ముఖ్యమంత్రిగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరు బలంగా వినిపిస్తోంది. ఈ వార్త వ్యాపార వర్గాల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. దీనికి ప్రధాన కారణం కాఫీ డే వ్యవస్థాపకుడు దివంగత వీజీ సిద్ధార్థ కుటుంబంతో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధాలే. వీజీ సిద్ధార్థ కుమారుడు అమర్త్య హెగ్డేకు డీకే శివకుమార్ తన కుమార్తె ఐశ్వర్యను వివాహం చేయడం తెలిసిందే.డీకే శివకుమార్ సీఎం అయితే కాఫీ డే సంస్థకు మళ్లీ పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందని మదుపరులు భావిస్తున్నారు. దీంతో మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు భారీగా షేర్ల కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ఫలితంగా కంపెనీ షేర్లు ఒక్కసారిగా 20 శాతం వరకు లాభపడి అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. ఒక రాజకీయ పరిణామం ప్రభావంతో ఒక కంపెనీ షేర్లు ఇంత వేగంగా పుంజుకోవడం మార్కెట్ వర్గాలను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. గత కొంతకాలంగా కాఫీ డే సంస్థ ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వీజీ సిద్ధార్థ మరణానంతరం సంస్థ కార్యకలాపాలు కొంత మందగించాయి.అయితే ఇప్పుడు ఆ కుటుంబానికి అత్యంత దగ్గర వ్యక్తిగా భావించే డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు కనిపించడం కంపెనీకి నైతికంగా, వ్యాపారపరంగా బలం చేకూరుస్తుందని పెట్టుబడి దారులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలు కూడా వ్యాపారాలకు అనుకూలంగా ఉండొచ్చన్న అభిప్రాయం మార్కెట్లో వినిపిస్తోంది. ముఖ్యంగా పర్యాటక, రిటైల్, హాస్పిటాలిటీ రంగాలకు కొత్త ప్రభుత్వం ప్రోత్సాహక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో కాఫీ డే వంటి రిటైల్ బ్రాండ్‌లకు దీర్ఘకాలికంగా ప్రయోజనం కలిగే అవకాశముందని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాలు, వ్యాపార రంగాల మధ్య ఉన్న అనుబంధానికి ఈ పరిణామం తాజా ఉదాహరణగా మారింది. డీకే శివకుమార్ అధికారికంగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడితే కాఫీ డే షేర్లలో మరింత కదలిక కనిపించే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రాజకీయాల్లో నయా ట్రెండ్..

### తమిళనాడు వర్సెస్ కర్ణాటక




బెంగళూరు, మే 30,రాజకీయ నాయకులు అంటే తెల్లటి కుర్తా, రబ్బరు చెప్పులు, నిరాండబరత.. దశాబ్దాలుగా 'సామాన్యుడు' అనే ముసుగులో ఎంతో జాగ్రత్తగా వీటిని కాపాడుకుంటూ వచ్చారు. ఒకవేళ విలాసవంతమైన జీవితం ఉన్నా, అది కేవలం మూసిన తెలుపులు దాటి ఇవతలికి వచ్చేది కాదు. కానీ, ఇప్పుడు కాలంతో పాటు రోజులు, రాజకీయాలు కూడా మారాయి. ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో దళపతి నటుడు జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని టీవీకే సంచలనం సృష్టించి అతిపెద్ద పార్టీగా నిలిచింది. ముఖ్యమంత్రి అయిన ఆయన తన ఎన్నికల అఫిడవిట్‌లో రూ. 624 కోట్ల ఆస్తి, రూ. 13 కోట్లకు పైగా విలువైన విలాసవంతమైన కార్లు, బ్యాంకు ఖాతాల్లో వందల కోట్ల నగదు ఉన్నట్టు పేర్కొన్నారు.ఇప్పుడు, తమిళనాడు పొరుగున ఉన్న కర్ణాటకలో సిద్ధరామయ్య రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ పగ్గాలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో నిశ్శబ్ద సంపదకు విజయ్ ప్రతీక అయితే, శివకుమార్ అందుకు పూర్తిగా భిన్నం. ఆయన బహిరంగ విలాసానికి బ్రాండ్ అంబాసిడర్. తాను నిరాండరమైన నేతనని డీకే ఎప్పుడూ చెప్పుకోలేదు. ఖరీదైన లగ్జరీ వాచీలు, డిజైనర్ స్కార్ఫ్‌లను బహిరంగంగా ధరిస్తారు. తన విలాసవంతమైన అభిరుచులపై తరుచూ విమర్శలకు గురైనా ఆయన క్షమాపణలు చెప్పరు. గతంలో ఆయన ధరించిన రోలెక్స్, కార్టియర్ వాచీలపై విమర్శలు రాగా.. "నాకు నచ్చిన ధరించే హక్కు లేదా?" అని ఘాటుగానే సమాధానం ఇచ్చారు. ఈ ఒక్క మాట ప్రస్తుతం రాజకీయాల్లో వస్తోన్న మార్పును స్పష్టం చేస్తోంది. నేటితరం ముఖ్యమంత్రులు ఇకపై తమ సంపదను దాచుకోవాలనుకోవడం లేదు, కొందరు దాన్ని ప్రదర్శిస్తున్నారు.డీకే ఓ 'బ్రాండ్'డీకే శివకుమార్ విలాసవంతమైన శైలి ఆయన రాజకీయ గుర్తింపులో ఒక భాగమైపోయింది. గూచీ స్కార్ఫ్‌లు, లూయిస్ విట్టన్ స్టోల్స్, ఫెర్రాగామో ర్రాప్స్, కార్టియర్, రోలెక్స్ డేటోనా వాచీలు ఆయన పబ్లిక్ అప్పీరియన్స్ చూస్తే ఒక సాంప్రదాయ రాజకీయ రోడ్‌షో కంటే ఒక విలాసవంతమైన క్యాటలాగ్‌లా కనిపిస్తాయి. ఆయన ధరించేవాటిలో సుమారు రూ. 54,000 విలువైన గూచీ జాక్వర్డ్ ఉన్ని స్కార్ఫ్, రూ. 1 లక్షకు పైగా ఉన్న లూయిస్ విట్టన్ రేక్‌జావిక్ స్కార్ఫ్, రూ. 15 లక్షల నుంచి రూ. 1.4 కోట్ల మధ్య ఖరీదు చేసే రోలెక్స్ కాస్మోగ్రాఫ్ డేటోనా వాచీలు ఉన్నాయి. ఈ విలాసవంతమైన జీవనశైలిని రాజకీయ ప్రత్యర్థులు ఎంతగా విమర్శలు గుప్పించినా శివకుమార్ మాత్రం వెనక్కి తగ్గలేదు.

2023 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం.. శివకుమార్ తన ఆస్తుల విలువ రూ. 1,413.80 కోట్లు అని ప్రకటించారు. ఇందులో రూ. 1,140 కోట్ల విలువైన స్థిరాస్తులు, రూ. 273 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. రూ. 265 కోట్లకుపైగా అప్పులు ఉన్నప్పటికీ, ఆయన దేశంలోని అత్యంత ధనిక రాజకీయ నాయకులలో ఒకరిగా నిలిచారు. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాలు, క్వారీయింగ్, విద్యారంగం వంటి పలు వ్యాపారాల వల్ల ఇంత సంపద వచ్చింది.తన కుటుంబానికి అనుబంధంగా ఉన్న ట్రస్టుల ద్వారా కర్ణాటక వ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీలు, ఫార్మసీ సంస్థలు, పబ్లిక్ స్కూళ్లు, మేనేజ్‌మెంట్ సంస్థలతో కూడిన ఒక పెద్ద విద్యా వ్యవస్థను కూడా నడుపుతున్నారు. రాజకీయాలకు అతీతంగా, భారత మొట్టమొదటి ఏఐ-ఆధారిత టౌన్‌షిప్‌గా ప్రచారం జరుగుతోన్న బిడదిలోని గ్రేటర్ బెంగళూరు ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ వెనుక శివకుమార్ ఒక కీలక శక్తి.అయితే శివకుమార్‌తో పోల్చితే విజయ్ సంపద కథ భిన్నంగా ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తన వద్ద అపారమైన సంపద ఉన్నప్పటికీ డబ్బు విషయంలో చాలా సాంప్రదాయబద్ధంగా సురక్షిత మార్గాలనే ఎంచుకుంటారు. అతని ఎన్నికల అఫిడవిట్ ఒక సెలబ్రిటీ పోర్ట్‌ఫోలియోలా కాకుండా, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చే పాతకాలపు వ్యాపారవేత్త బ్యాలెన్స్ షీట్‌లా ఉంది.ఆయన ప్రకటించిన రూ. 624 కోట్ల నికర ఆస్తిలో.. రూ. 313 కోట్లకుపైగా కేవలం బ్యాంకు డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాలలోనే ఉన్నాయి. ముఖ్యంగా రూ. 213 కోట్లు ఒకే సేవింగ్స్ ఖాతాలో ఉంచడం గమనార్హం. మ్యూచువల్ ఫండ్లు, ఈక్విటీ పెట్టుబడులు చాలా తక్కువ. ఆయన నికర ఆస్తిలో వీటి వాటా 0.04 శాతం కంటే తక్కువ కావడం గమనార్హం. అలాగే, విజయ్‌కు రియల్ ఎస్టేట్‌పై నమ్మకం ఎక్కువే. సుమారు రూ. 220 కోట్ల విలువైన భూములు ఎస్టేట్ పోర్ట్‌ఫోలియో, నీలన్‌కరై, సాలిగ్రామం, మైలాపూర్, షోలింగనల్లూర్‌లోని ఆస్తులతో సహా తమిళనాడు అంతటా విస్తరించి ఉన్నాయి. ఆయన గ్యారేజీలో బీఎండబ్ల్యూ ఐ7, లెక్సస్ 350, టయోటా వెల్‌ఫైర్, ఇంకా ప్రత్యేకంగా తయారు చేయించిన టాటా కారవాన్ వంటివి ఉన్నాయి. ఇది లగ్జరీ కానీ అవసరానికి ఉపయోగపడే విలాసం. కాబట్టి, ఒక నేత తన సంపదను ఆర్భాటంగా ప్రదర్శిస్తే, మరొకరు దానిని నిశ్శబ్దంగా దాచుకుంటారు. కానీ ఇద్దరూ ఒకే పెద్ద మార్పుకు సంకేతాలు ఇస్తున్నారు. భారత రాజకీయ వర్గం మారుతోంది. కొత్త తరం శక్తివంతమైన రాజకీయ నాయకుడు ఇకపై పొదుపు పాటించాల్సిన అవసరం లేదని భావిస్తున్నాడు. విలాసవంతమైన బ్రాండ్లు రాజకీయ ప్రతిబింబంలోకి ప్రవేశిస్తున్నాయి. ఒకప్పుడు రాజకీయ నాయకుడు రోలెక్స్ ధరిస్తే ప్రజలు ఆగ్రహించేవారు. కానీ, ఇప్పుడు వారి వ్యక్తిగత జీవితంలో భాగమైపోయింది.

# సర్.. ఫీవర్

హైదరాబాద్,మే 30, (న్యూస్ పల్స్)తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ రాజకీయ పార్టీలో గుబులు రేపుతుంది. ముఖ్యంగా సెటిలర్ల ఓట్లపైనే ఇప్పుడు చర్చ జరుగుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ తో రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగిన వారి ఓట్లు తొలిగించే అవకాశాలున్నాయి. తెలంగాణకు ఒక ఏడాది ముందు ఎన్నికలు జరుగుతాయి. ఏపీలో ఆలస్యంగా జరుగుతుండటంతో రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారు అనేక మంది ఉన్నారు. హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న సెటిలర్లకు రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉన్నట్లు గుర్తించారు. 2024 ఎన్నికల సమయంలో హైదరాబాద్ తో పాటు తెలంగాణ నుంచి లక్షలాది మంది జనం ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం క్యూ కట్టారు.అయితే దేశంలో ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలి. రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉండటానికి వీలులేదు. కేంద్ర ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ చేస్తుండటంతో ఎక్కడి ఓటు పోతుందన్న భయం ఓటర్లలో నెలకొంది. ఉపాధి నిమిత్తం వచ్చిన వారు తమ ఓటు హక్కును తెలంగాణలో వినియోగించుకోవడం, ఆంధ్రప్రదేశ్ లో సొంత ఇల్లు, భూమి ఉండటంతో ఆ ఎన్నికల సమయంలో అక్కడకు వెళ్లి ఓటు వేయడం రివాజుగా వస్తుంది. ఇలాంటి ఓట్లకు చెక్ పెట్టే సమయం ఆసన్నమయిందని అంటున్నారు. మరొకవైపు రాజకీయ పార్టీలు ఓట్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో జరిగిన తొలగింపులు అక్కడ పార్టీల ఓటమికి కారణమయ్యాయి.

# జూన్ 2 నుంచి యమునా పుష్కరాలు

లక్నో, మే 30, (న్యూస్ పల్స్)హిందూ సంప్రదాయంలో పుష్కరాలకు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉంది. దేవగురువు బృహస్పతి ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించినప్పుడు, ఆ రాశికి అనుసంధానమైన పవిత్ర నదికి పుష్కర మహోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ పుష్కరాలు వస్తాయి. గురుడు కర్కాటక రాశిలో ప్రవేశించే సందర్భంగా యమునా నది పుష్కరాలు నిర్వహించబడతాయి. ఈ పవిత్ర కాలంలో లక్షలాది మంది భక్తులు యమునా తీరాలకు చేరుకుని స్నానాలు, పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు.పుష్కరాల్లో తొలి 12 రోజులను ఆది పుష్కరాలు, చివరి 12 రోజులను అంత్య పుష్కరాలు అని పిలుస్తారు. ఈ సమయంలో యమునా నదిలో స్నానం చేయడం ద్వారా పాప విమోచనం కలుగుతుందని, పితృదోషాలు తొలగుతాయని పురాణ విశ్వాసం.యమునా పుష్కరాలు 2026 తేదీలు2026 సంవత్సరంలో యమునా పుష్కరాలు జూన్ 2, మంగళవారం ప్రారంభమై జూన్ 13, శనివారంతో ముగుస్తాయి.యమునా పుష్కరాల ప్రధాన ఘాట్లుమధురలో ప్రముఖ ఘాట్లుశ్రీకృష్ణ జన్మభూమిగా ప్రసిద్ధి చెందిన మధురలో భక్తులు సందర్శించదగిన ఘాట్లు: బెంగాలీ ఘాట్, విశ్రాంత్ ఘాట్, స్వామి ఘాట్, కంస ఘాట్, చక్రతీర్థ ఘాట్‌బృందావనంలోని పుష్కర ఘాట్లు.. కేశీ ఘాట్, చీర ఘాట్, కాలీయ ఘాట్, ఇమ్లి తాలా ఘాట్‌ప్రయాగరాజ్ ప్రాంతంలో.. త్రివేణి సంగమం, సరస్వతీ ఘాట్, అరైల్ ఘాట్‌ఢిల్లీలో.. నిగంబోధ్ ఘాట్, వజీరాబాద్ ఘాట్‌అలాగే యమునోత్రి, ఆగ్రా ప్రాంతాల్లో కూడా పుష్కర స్నానాలు నిర్వహిస్తారు.పుష్కరాల్లో చేయదగిన పుణ్యకార్యాలుయమునా పుష్కరాల సమయంలో భక్తులు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా పుష్కర స్నానం, పితృ తర్పణాలు, పిండ ప్రదానాలు, దానధర్మాలు, దీపదానం, యమునా హారతి, గాయత్రీ మంత్ర జపం, గోపూజ.. ఇవన్నీ ఆధ్యాత్మిక శాంతి, పుణ్యఫలాలను అందిస్తాయని విశ్వసిస్తారు.పుష్కరాల్లో 12 రోజుల దానాల విశిష్టతమొదటి రోజు: ధనం, ధాన్యాలు, భూమి, బంగారం, వెండి దానం చేయడం శుభప్రదం.రెండో రోజు: వస్త్రదానం, రక్తదానం, ఉప్పు దానం చేయడం మంచిదిగా భావిస్తారు.మూడో రోజు: పూలు, బెల్లం దానం చేయడం ద్వారా శుభఫలాలు లభిస్తాయని నమ్మకం. నాలుగో రోజు: నువ్వులు, నెయ్యి, పాలు, తేనె దానం చేయడం శ్రేయస్కరం.ఐదో రోజు: ధాన్యదానం, ఎద్దుల దానం వంటి సేవాకార్యాలు చేయడం మంచిది.ఆరవ రోజు: చందనం, కస్తూరి, ఔషధ దానాలు చేయడం శుభప్రదం.ఏడో రోజు: పీటలు, మంచాలు, గృహ అవసర వస్తువులు దానం చేయడం ఉత్తమం.ఎనిమిదో రోజు: చందనం, కందమూలాలు, పుష్పమాలలు దానం చేయవచ్చు.తొమ్మిదో రోజు: పిండదానం, కంబళి దానం వంటి కార్యక్రమాలు చేయడం మంచిదిగా చెబుతారు

# పీసీబీలో ఇంటి దొంగలు...

హైదరాబాద్,మే 30, (న్యూస్ పల్స్)రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్న కంప్యూటరైజ్డ్ తనిఖీ విధానంపై తీవ్రమైన అభ్యంతరాలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమల్లో ఏ నెలలో తనిఖీలు జరుగుతాయనే సమాచారాన్ని ముందే యాజమాన్యాలకు, అధికారులకు చేరవేయడం వల్ల ఉల్లంఘనదారులకు అది అనుకూలంగా మారుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల లోపాలను ముందే సరిదిద్దుకోవడం లేదా అధికారులను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉంటోందని తెలుస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా 'సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' రూపొందించిన ఒక ప్రత్యేక టూల్ ద్వారా ఈ కంప్యూటరైజ్డ్ తనిఖీలను పీసీబీ చేపడుతోంది. ఈ విధానంలో ప్రతి నెలా 70 నుండి 120 వరకు పరిశ్రమలలో తనిఖీలు నిర్వహిస్తుండగా, అందులో దాదాపు 30 వరకు రాజధాని పరిధిలోని మూడు జిల్లాల్లోనే ఉంటున్నాయి. ఏ అధికారి ఎక్కడ తనిఖీ చేయాలో పీసీబీ కార్యాలయంలోని ప్రత్యేక విభాగం నిర్ణయిస్తుంది. ఈ తనిఖీల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచుతున్నారు. అయితే, ఈ పద్ధతిని పక్కనపెట్టి ఆకస్మిక తనిఖీలు చేసేలా ఒక పటిష్టమైన ప్రత్యేక వ్యవస్థను తీసుకురావాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు.పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య ఉద్గారాల తీవ్రతను బట్టి వాటిని రెడ్, ఆరెంజ్, గ్రీన్ కేటగిరీలుగా విభజించి ఈ తనిఖీలు జరపాలి.ఇన్ స్పెక్టర్లకు ఈ బాధ్యతలను రాండమ్‌గా లేదా రిస్క్ ఆధారంగా టూల్ ద్వారా కేటాయించడం జరుగుతుంది. తనిఖీ పూర్తయిన తర్వాత వాటర్, ఎయిర్ యాక్ట్‌ల ప్రకారం 72 గంటల్లోగా ఇన్స్‌పెక్షన్ రిపోర్టును ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వ్యర్థాల శుద్ధి, వాయు కాలుష్య మూలాలు, నియంత్రణ పరికరాలు, ప్రమాదకర వ్యర్థాల ఉత్పత్తి , వాటి నిల్వ, పారవేత వంటి కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరచాల్సి ఉంటుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## వైభవ్ సూర్యవంశీ తదుపరి మ్యాచ్ ఎప్పుడంటే? పూర్తి వివరాలు ఇవే..



వైభవ్ సూర్యవంశీ.. ఐపీఎల్ 2026లో ఎక్కువగా వినిపించిన పేరు ఇదే. క్రికెట్ దిగ్గజాలు కోహ్లీ, ధోనీల పేర్లను సైతం మర్చిపోయేలా తన ఆటతో ఈ చిచ్చర పిడుగు ప్రేక్షకులను కట్టి పడేశాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఈ15 ఏళ్ల యువ సంచలనం అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. క్వాలిఫైయర్-2లో రాజస్థాన్ రాయల్స్ పరాజయం పాలవ్వడంతో ఫైనల్ చేరాలనే అతని కల చెదిరింది. అయితే ఈ సీజన్ మొత్తంలో తన అద్భుతమైన ఆటతీరుతో కోట్ల మంది క్రికెట్ అభిమానులను సంపాదించుకున్న వైభవ్... తదుపరి మ్యాచ్ ఎప్పుడు ఆడుతాడనే ఆసక్తి అందరిలో నెలకొంది.వైభవ్ సూర్యవంశీ తన తదుపరి మ్యాచుల ప్రయాణాన్ని జూన్ నుంచే ప్రారంభించబోతున్నాడు. శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు సిరీస్ కోసం ప్రకటించిన భారత్-ఎ జట్టులో వైభవ్‌కు చోటు దక్కిన సంగతి తెలిసిందే. వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నీలో ఇండియా-ఎ జట్టుతో పాటు శ్రీలంక-ఎ, ఆఫ్ఘనిస్తాన్-ఎ జట్లు తలపడనున్నాయి. ఈ సిరీస్‌కు యంగ్ ప్లేయర్ తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. సిరీస్ షెడ్యూల్ ప్రకారం జూన్ 9న శ్రీలంక-ఎ జట్టుతో ఇండియా-ఎ తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో వైభవ్ ఆటను క్రికెట్ ప్రియులు మరోసారి చూడొచ్చు. ఆ తర్వాత జూన్ 11న ఆఫ్ఘనిస్తాన్-ఎ, జూన్ 15న మళ్లీ శ్రీలంక-ఎ, జూన్ 17న మరోసారి ఆఫ్ఘనిస్తాన్-ఎ జట్లతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయి. జూన్ 21న ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తంగా ఐపీఎల్లో రాజస్థాన్ తరఫున చెలరేగినా ఈ 'బేబీ బాస్' త్వరలోనే ఇండియా-ఎ జెర్సీలో మరోసారి అదరగొట్టేందుకు సిద్ధమవుతున్నాడు.తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుశ్ బదోని, నిషాంత్ సింధు, సూర్యాంశ్ షెడ్గే, ప్రభుసిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కుమార్ కుశాగ్ర, విప్రజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్‌వీర్ సింగ్, అర్షద్ ఖాన్, అన్షుల్ కాంబోజ్, అనుకుల్ రాయ్

## వైభవ్ శరీరమే లక్ష్యంగా బౌలింగ్.. గుజరాత్ బౌలర్లపై ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం..

ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2లో వైభవ్ సూర్యవంశీ లక్ష్యంగా గుజరాత్ టైటాన్స్ అనుసరించిన బాడీ-లైన్ బౌలింగ్ వ్యూహంపై భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. 15 ఏళ్ల యువ ఆటగాడి శరీరాన్ని లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేయడం తనకు నచ్చలేదని పఠాన్ వెల్లడించాడుశుక్రవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ బౌలర్లు షార్ట్‌పిచ్ బంతులతో వైభవ్‌ను ఒత్తిడిలోకి నెట్టేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ వైభవ్ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించి కేవలం 47 బంతుల్లో 96 పరుగులు చేసి రాజస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు. పలుసార్లు బంతి తన శరీరాన్ని తాకినప్పటికీ వైభవ్ వెనక్కి తగ్గలేదు. ఈ మ్యాచ్ అనంతరం ఇర్ఫాన్ పఠాన్ గుజరాత్ బౌలర్ల వ్యూహాన్ని తప్పుపట్టాడు '15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని అడ్డుకునేందుకు బాడీలైన్ బౌలింగ్ చేయడం నాకు నచ్చలేదు. అతడు సీనియర్ ఆటగాళ్లతో అత్యున్నత స్థాయి క్రికెట్ ఆడుతున్నప్పుడు ఇలాంటి వ్యూహాలు సహజమే




అని తెలుసు. కానీ ఒక తండ్రిగా నా మనసు మాత్రం దాన్ని అంగీకరించడం లేదు' అని పఠాన్ పేర్కొన్నాడు. కాగా, వైభవ్ సూర్యవంశీ ప్రదర్శనపై మాజీ క్రికెటర్లు, పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కేవలం 15 ఏళ్ల వయసులో ఇలాంటి పరిపక్వతతో ఆడటం చాలా ప్రత్యేకమని కొనియాడుతున్నారు.

## రూ1.10 కోట్ల పెట్టుబడికి రూ.34 కోట్లకు పైగా ఫలితం!

అత్యద్భుతమైన బ్యాటింగ్‌తో ఈ ఐపీఎల్ సీజన్లో అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ.. రాజస్థాన్ రాయల్స్‌కు భారీ విలువను చేకూర్చాడు. గతేడాది రూ.1.1 కోట్లు చెల్లించి వైభవ్‌ను సొంతం చేసుకున్న ఆర్ఆర్.. ఈ సీజన్‌లో అతడి ఆట ద్వారా రూ.34.97 కోట్లు పొందినట్టు విశ్లేషకులు అంచనా వేశారు. అంటే అతడికి చెల్లించిన మొత్తం పోనూ.. రూ.33.87 కోట్లు అన్నమాట. బాల్-బై-బాల్ డేటా ఆధారంగా ప్రత్యేక ప్లేయర్ ఇంపాక్ట్ మోడల్ ప్రకారం ఈ గణాంకాలను రూపొందించినట్టు తెలుస్తోంది.వైభవ్ తన ఆటతీరుతో ప్రతి రూపాయికి రూ.31.79 విలువను ఆర్ఆర్ జట్టుకు అందించినట్లు ఈ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. అత్యధిక లాభం అందించిన ఆటగాళ్ల జాబితాలో వైభవ్ మూడో స్థానంలో నిలిచాడు. అతని కంటే ముందున్న శుభ్‌మన్ గిల్(రూ.16.5 కోట్లు), రజత్ పాటిదార్(రూ.11 కోట్లు)కు ఆయా ఫ్రాంచైజీలు భారీ ధరలు వెచ్చించినప్పటికీ.. వైభవ్ మాత్రం తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించాడు. ఇక జీటీ కెప్టెన్ శుభ్‌మన్ రూ.35.14 కోట్లు తెచ్చిపెట్టగా, ఆర్సీబీ సారథి పాటిదార్ రూ.35.06 కోట్లు సాధించేలా చేశాడు. మరోవైపు.. రిషబ్ పంత్(రూ.27 కోట్లు), నికోలస్ పూరన్ (రూ.21 కోట్లు), యుజ్వేంద్ర చాహల్ (రూ.18 కోట్లు), జస్ప్రీత్ బుమ్రా (రూ.18 కోట్లు) ఈ సీజన్‌లో తమ ఫ్రాంచైజీలకు నష్టాలను మిగిల్చారు.ఇక.. 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు చేసిన సూర్యవంశీ.. అందులో 521 పరుగులను పవర్‌ప్లే ఓవర్లలోనే సాధించడం విశేషం. ప్రత్యర్థి బౌలర్లపై ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించడం ఈ బుడ్డోడి ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లో శతకం సాధించి ఐపీఎల్ చరిత్రలో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. అదే జట్టుపై ఎలిమినేటర్‌లో 29 బంతుల్లో 97 పరుగులతో చెలరేగి.. తమ జట్టు క్వాలిఫయర్‌కు అర్హత సాధించేలా చేశాడు. ఇక.. ఈ సీజన్‌లో వైభవ్ పుల్‌షాట్ ప్రత్యేకాకర్షణగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఆ షాట్‌తో 20 సిక్సర్లు బాదిన ఈ చిచ్చర పిడుగు.. ఒక్కసారి మాత్రమే అలాంటి షాట్‌కు ఔటయ్యాడు. అతడు ఎదుర్కొన్న 44 మంది బౌలర్లలో 31 మందిని సిక్సర్లతో శిక్షించడం, వారిలో ఎనిమిది మంది బౌలింగ్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సిక్సర్ బాదడం అతడి దూకుడుకు నిదర్శనం.కాగా.. 13 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఈ యువ సంచలనం.. భవిష్యత్తులో జరిగే మెగా వేలంలో రూ.15-18 కోట్లకు పైగా ధర పలికే అవకాశముందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## 53 కేజీల కేటగిరీలో.. వినేశ్ పోగట్ ఫస్ట్ విక్టరీ



న్యూఢిల్లీ : ఆసియా క్రీడల కోసం జరుగుతున్న సెలక్షన్ ట్రయల్స్ బౌట్‌లో రెజ్లర్ వినేశ్ పోగట్ విక్టరీ కొట్టింది. ఇవాళ జరిగిన ఓపెనింగ్ బౌట్‌లో ఆమె 7-1 స్కోరు తేడాతో రెజ్లర్ జ్యోతిపై విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్న వినేశ్ ఆ తర్వాత బౌట్ సాగుతున్న కొద్దీ మెరుగైన గేమ్‌ను ప్రదర్శించింది. తొలుత పుష్ పాయింట్, ఆ తర్వాత డబుల్ లెగ్ అటాక్‌కు దిగింది. ప్రత్యర్థికి ఎటువంటి పాయింట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడింది.ఇక సెకండ్ పీరియల్‌లో వినేశ్ పోగట్ పూర్తిగా డామినేట్ చేసింది. రైట్ లెగ్ అటాక్‌ను వాడుకుని 3-0తో ఆధిపత్యం చాటింది. రెజ్లర్ జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు దిగినా.. ఆ ఫైట్‌లో వినేశ్ విజేతగా నిలిచింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు క్విక్ మూవ్స్‌తో 7-0 స్కోరు సాధించింది వినేశ్. జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ గెలుచుకున్నది.వినేశ్ తన తర్వాత బౌట్‌లో నిషాతో ఆడనున్నది. రెజ్లర్ వినేశ్‌కు తొలుత రెజ్లింగ్ సమాఖ్య సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆమె సుప్రీంను ఆశ్రయించింది. అయితే 53 కేజీల కేటగిరీలో వినేశ్ ఆడేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

## మళ్లీ హిట్ వికెట్‌గా సాయి సుదర్శన్ ఔట్.. ఐపీఎల్ చరిత్రలో అరుదైన అప్రతిష్ఠ, వీడియో వైరల్!

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌లో సాయి సుదర్శన్‌ని దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటికే క్వాలిఫయర్-1లో హిట్ వికెట్‌గా ఔటైన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్.. తాజాగా క్వాలిఫయర్-2లోనూ అదే తరహాలో పెవిలియన్ చేరాడు. వరుసగా రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటవడంతో సాయి సుదర్శన్ ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డును తన పేరిట నమోదు చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్ బౌలర్ బ్రిజేష్ శర్మ వేసిన 13వ ఓవర్‌లో సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తు హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు.ఆ ఓవర్‌లో ఐదో బంతిని బ్రిజేష్ శర్మ ఫుల్‌టాస్‌గా వేయగా, సాయి సుదర్శన్ ఆఫ్‌సైడ్ వైపు భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. బంతి బౌండరీ దిశగా వెళ్లినప్పటికీ, షాట్ ఆడే క్రమంలో అతని చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లపై పడింది. దీంతో బేల్స్ కిందపడటంతో అంపైర్లు అతడిని హిట్ వికెట్‌గా ప్రకటించారు. ఈ ఔట్‌పై కామెంటరీ బాక్స్‌లో ఉన్న మాజీ భారత కోచ్ రవిశాస్త్రి సరదాగా స్పందించారు. "ఫెవికాల్ ఎక్కడ? బంక జిగురు ఎక్కడ?'' అంటూ చమత్కరించడంతో ప్రేక్షకులు నవ్వుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా



క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కూడా సాయి సుదర్శన్ హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. దీంతో వరుసగా రెండు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటైన తొలి బ్యాటర్‌గా అతడు అప్రతిష్టను మూటగట్టుకున్నాడు.అయితే ఈ దురదృష్టకర ఔట్‌కు ముందు సాయి సుదర్శన్ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనింగ్ భాగస్వామిగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో సాయి హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, గిల్ అద్భుత శతకంతో జట్టుకు బలమైన పునాది వేశాడు.మరోవైపు ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 96 పరుగులతో చెలరేగగా, రవీంద్ర జడేజా 45 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం గుజరాత్ టైటాన్స్ ఛేదనలో సాయి సుదర్శన్ హిట్ వికెట్ ఘటన మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా, "అయ్యో సాయి.. మళ్లీ అదే దురదృష్టం", "ఇంత మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌కు ఇలా జరగడం బాధాకరం" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

## వైభవ్ అతి త్వరలో జాతీయ జట్టుకు ఎంపికవుతాడు: సంగక్కర

ఐపీఎల్ 2026 టైటిల్ వేటలో రాజస్థాన్ రాయల్స్ చివరి మెట్టుపై బోల్తాపడినప్పటికీ.. క్వాలిఫయర్ 2 వరకు ఆ జట్టు యువ ఆటగాళ్లు ప్రదర్శించిన పోరాటపటిమపై ఆర్ఆర్ హెడ్‌కోచ్ కుమార సంగక్కర గర్వంగా ఫీలయ్యాడు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'టీమ్ఇండియా తరఫున ఆడేందుకు వైభవ్ సిద్ధంగా ఉన్నాడా?' అనే ప్రశ్న ఎదురవగా.. దానికి అతడు ఆసక్తికరమైన సమాధానమిచ్చాడు.ఓ ఆటగాడికి ఇంటర్నేషనల్ క్యాప్ అందేవరకు వారు దానికి అర్హులో కాదో కచ్చితంగా చెప్పలేమన్నాడు సంగక్కర. కానీ ఈ ఐపీఎల్‌లో సూర్యవంశీ ప్రపంచంలోని కొందరు అత్యుత్తమ బౌలర్లను చితకబాదడం చూశాక అవుననే సమాధానం చెప్పాల్సి వస్తుందన్నాడు. 'ఓ ఆటగాడు ఆడేంత వరకు అతడు సిద్ధంగా ఉన్నాడో లేదో చెప్పలేం. ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లపై వైభవ్ ప్రదర్శించిన ఆటతీరు చూస్తే.. ఎలాంటి సవాలునైనా స్వీకరించేందుకు అతను పూర్తి సిద్ధంగా ఉన్నాడనిపిస్తోంది. అతడికి అతి త్వరలోనే జాతీయ జట్టులోకి పిలుపు వస్తుందనే నమ్మకం నాకుంది. అంతటి పరిణతితో అతడి బ్యాటింగ్ సాగింది. ఈ సీజన్‌లో ఓపెనర్‌గా తన బాధ్యతను చాలా చక్కగా నెరవేర్చాడు వైభవ్' అని సంగక్కర అన్నాడు.'సూర్యవంశీ విషయంలో మా దగ్గర ఓ ప్రణాళిక ఉంది. మేం అతణ్ని ఎక్కువగా ఒత్తిడికి గురిచేయం. అతడు చాలా చక్కగా ప్రాక్టీస్ చేస్తాడు. బౌలర్లను అంచనా వేయడంలో వారి వీడియోలను చూసి, తనను తాను సిద్ధం చేసుకుంటాడు. కాబట్టి మేం అతణ్ని అనవసరమైన ఆలోచనలకు దూరంగా ఉంచాలనుకుంటున్నాం. అతడు ఇదే స్పష్టమైన అవగాహన, ధైర్యంతో మున్ముందూ బ్యాటింగ్ కొనసాగించాలని కోరుకుంటున్నాం' అని శ్రీలంక మాజీ కెప్టెన్ చెప్పుకొచ్చాడు.ఈ ఐపీఎల్‌లో 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు సాధించిన సూర్యవంశీ.. ఆరెంజ్ క్యాప్‌తో ఈ సీజన్‌ను ముగించాడు. అయితే.. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్(722), సాయి సుదర్శన్ (710).. వైభవ్‌ను అధిగమించే అవకాశం ఉంది.



# సినిమా

## మన డాక్టర్ బాబే' సినిమాని అందరూ చూసి అందరించాలి - వీఎన్ ఆదిత్య




శరణ్య-సుధీక్ష సమర్పణలో స్కంద ఫిల్మ్స్ బ్యానర్ మీద 'మన డాక్టర్ బాబే' అనే సినిమాని కృతాక్షి నిర్మిస్తున్నారు. ఈ మూవీతో శ్రీ స్కంద హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకి చలపతి కుమార్ పువ్వల స్టోరీ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం నాడు టీజర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

×వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ ఆద్యంతం వినోదభరితంగా ఉంది. ఇలాంటి మంచి కామెడీ సినిమాలు రావాలి. టైటిల్‌లో డాక్టర్, మన అని పదాలు అంటే కచ్చితంగా హిట్ అవుతుంటాయి. ఇలాంటి ప్రాజెక్టులకు తోడుగా నిలబడిన అలీ గారు, రాజీవ్ కనకాల గారికి థాంక్స్. ఏవీఎస్ గారి కూతురు శాంతి గారు మళ్లీ కం బ్యాక్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ఈ సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×శ్రీ స్కంద మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీలోని ప్రతీ ఒక్కరూ మన సినిమా అని అనుకుని ఎంతో సపోర్ట్ చేశారు. చలపతి గారు అన్నీ తానై చేశారు. అన్ని బాధ్యతల్ని భుజానికెత్తుకున్నారు. ఇది చాలా మంచి కథ. ఇలాంటి సెన్సిటివ్ పాయింట్‌ను జాగ్రత్తగా తెరకెక్కించాం. టీజర్ చూసి కేవలం యూత్ సినిమా అని అనుకోకండి. ఇది కంప్లీట్ ఫ్యామిలీ మూవీ. క్లైమాక్స్ వరకు నవ్వుతూనే ఉంటారు. ఈవీవీ గారు, జంధ్యాల గారి సినిమాల్ని చూసినట్టుగా ఉంటుంది. ఈ మూవీకి హీరో కథ. నేను ఓ ఆర్టిస్ట్‌ని మాత్రమే. ప్రతీ ఫ్యామిలీ ఈ చిత్రానికి కనెక్ట్ అవుతుంది. ఆల్రెడీ నేను ఈ చిత్రాన్ని చూశాను. మంచి సినిమా చేశాను అనే ఫీలింగ్ అయితే నాకు కలిగింది. నా మొదటి సినిమాలోనే అలీ గారు, రాజీవ్ కనకాల గారు, శాంతి గారు, కోటేశ్వరరావు వంటి గొప్ప వారితో నటించే అవకాశం లభించింది. కెమెరామెన్ కిషోర్ గారు నిజంగా అద్భుతం చేశారు. మా రైటర్ ఆర్కే గారు మంచి కథ, డైలాగ్స్ అందించారు. మనోజ్ గారి మ్యూజిక్ అందరినీ కదిలిస్తుంది' అని అన్నారు.

×నటుడు అలీ మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' సినిమాలో స్కంద చాలా చక్కగా నటించారు. చలపతి అందరి నుంచి మంచి నటనను రాబట్టుకున్నారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. ఈ బ్యానర్‌కు మంచి సక్సెస్ రావాలి. కొత్తగా వచ్చే వారికి హిట్లు వస్తే.. మళ్లీ మళ్లీ సినిమాలు తీస్తుంటారు. ఓ సినిమా వల్ల ఎన్నో కుటుంబాలు బతుకుతుంటాయి. చిన్న సినిమాల్ని ఆడియెన్స్ ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×దర్శకుడు చలపతి కుమార్ మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. వీఎన్ ఆదిత్య గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ప్రభు గారు, సురేష్ గారు నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తుంటారు. స్కంద గారి వల్లే ఈ సినిమా మొదలైంది. ఆయన్ను చూసిన రోజే మంచి హీరో అవుతారని అనుకున్నాను. స్కంద గారు, కృతాక్షి గారు నిర్మాతలుగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఆర్కే రైటర్ ఈ కథను చాలా బాగా డెవలప్ చేశారు. ప్రతీ సీన్‌కు ఆడియెన్స్ కచ్చితంగా నవ్వుతారు. ఇలాంటి కాన్సెప్ట్‌కి ఓ చిన్న లేయర్ ఉంటుంది. ఆ లేయర్‌ను దాటలేదు. ఫక్తు ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది. చివరకు థియేటర్ నుంచి కన్నీటి చెమ్మతో బయటకు వెళ్తారు. మా మూవీకి మీడియా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మంచి సినిమా చూశామనే ఫీలింగ్ ప్రేక్షకులకు కలుగుతుంది. నాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన అలీ గారు, రాజీవ్ కనకాల, ఇతర ఆర్టిస్టులందరికీ థాంక్స్' అని అన్నారు.

×నిర్మాత కృతాక్షి మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా సినిమాకి అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×విశ్వ కార్తికేయ మాట్లాడుతూ× .. "చలపతి గారు నన్ను సోలో హీరోగా లాంచ్ చేశారు. 'మన డాక్టర్ బాబే' కథ నాకు తెలుసు. ఈ చిత్రం ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది. ఈ మూవీ వంద శాతం పెద్ద హిట్ అవ్వాలి. ఆ తరువాత చలపతి, నేను చేసే సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలి' అని అన్నారు.

×నటుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. చాలా గ్యాప్ తరువాత ఓ మంచి పాత్రను చేశానని నాకు అనిపిస్తోంది. ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

×నటి శాంతి మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' చిత్రం ఆద్యంతం నవ్విస్తూ ఉంటుంది. నా పాత్ర కాస్త సీరియస్‌గా ఉంటుంది. సెన్సిటివ్ టాపిక్‌ను చలపతి గారు ఎంతో చక్కగా హ్యాండిల్ చేశారు' అని అన్నారు.

×శ్రుతి శంకర్ మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' సినిమాలో నాకు మంచి పాత్రను ఇచ్చిన చలపతి గారికి థాంక్స్. మీడియా, ఆడియెన్స్ మా మూవీని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×మోహన సిద్ధి మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రస్తుతం ఇలాంటి చిత్రాలు రావడం తగ్గిపోయాయి. కథ చెప్పిన వెంటనే నాకెంతో నచ్చింది. ప్రతీ పాత్ర నవ్విస్తుంది. అందరూ అద్భుతంగా నటించారు. ఇది పక్కా మ్యూజికల్ హిట్' అని అన్నారు.

×బూసం మనోజ్ కుమార్ మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' చిత్రంలో అవకాశం ఇచ్చిన చలపతి గారు, నిర్మాత కృతాక్షి గారు, స్కంద గారికి థాంక్స్. ఎంతో సరదాగా మ్యూజిక్ కంపోజ్ చేశాం. అన్ని పాటలు బాగుంటాయ'ని అన్నారు.

×కెమెరామెన్ కిషోర్ బోయిడపు మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' సినిమాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. నాకు సపోర్ట్ చేసిన టీంకు థాంక్స్' అని అన్నారు.

×రామకృష్ణ మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' సినిమాకి డైలాగ్స్ రాసే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. చలపతి గారు, కిషోర్ గారి కాంబో బాగా సెట్ అయింది. అందుకే త్వరగా షూటింగ్ ఫినిష్ చేయగలిగామ'ని అన్నారు.

×లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ× .. 'చలపతి గారికి నేను రెగ్యులర్‌గా పాటలు రాస్తుంటాను. చలపతి పువ్వల ఈ సినిమా తరువాత చలపతి నవ్వుల అవుతారు. శ్రీ స్కందలో ఎంతో ఈజ్ ఉంది. ఈ మూవీ పెద్ద హిట్ అవుతుంది' అని అన్నారు.


×నటుడు శివ కుమార్ మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. కొత్త సినిమాల్ని తెలుగు ప్రజలెప్పుడూ ఆదరిస్తుంటారు. అలానే మా ఈ చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×సురేష్ కొండేటి మాట్లాడుతూ× .. "చలపతి గారు మంచి అనుభవంతో 'మన డాక్టర్ బాబే' అనే మంచి టైటిల్‌ను పెట్టారు. టీజర్ బాగుంది. థియేటర్‌లకు ఆడియెన్స్‌ని రప్పించేలా టీజర్‌ను కట్ చేయడం ఆనందంగా ఉంది. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

×సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ× .. "మన డాక్టర్ బాబే' టైటిల్ చాలా బాగుంది. టైటిల్‌లో డాక్టర్ అని ఉంటే దాదాపు ఆ సినిమా హిట్ అవుతుంది. టీజర్‌ను చూస్తుంటే ఆద్యంతం వినోదాత్మకంగా అనిపిస్తోంది' అని అన్నారు.


## సందీప్ సినిమాల్లో హీరోయిన్లది భావోద్వేగ పాత్ర

### స్పిరిట్‌లోనూ అదే కనిపిస్తుందనన్న దర్శకుడు హేమంత్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా ప్రముఖ దర్శకుడు హేమంత్ మధుకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోయిన్ పాత్రల గురించి మాట్లాడిన హేమంత్ మధుకర్.. ఆయన సినిమాల్లో కనిపించే రొమాంటిక్ సన్నివేశాలను చూసి హీరోయిన్లకు కేవలం గ్లామర్ పాత్రలే ఉంటాయని అనుకోవడం తప్పని అన్నారు. సందీప్ తన కథల్లో మహిళా పాత్రలను చాలా బలంగా, భావోద్వేగాలకు దగ్గరగా రాస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'అర్జున్ రెడ్డి'లో శాలినీ పాండే పోషించిన ప్రీతి పాత్రను, అలాగే 'యానిమల్'లో రష్మిక మందన్న చేసిన గీతాంజలి పాత్రను ఉదాహరణగా చెప్పారు. ఆ పాత్రలు కేవలం హీరోకు జోడీగా మాత్రమే కాకుండా కథలో కీలకమైన భావోద్వేగ బలాన్ని ఇచ్చాయని అన్నారు. త్రిప్తి దిమ్రి ఎంపికపై కూడా హేమంత్ స్పందించారు. నటీనటుల మధ్య పోలికలు పెట్టడం సరికాదని, ప్రతి పాత్రకు తగిన నటుడిని లేదా నటిని దర్శకుడు ఎంపిక చేస్తాడని చెప్పారు. 'స్పిరిట్'లోని పాత్రకు త్రిప్తి దిమ్రి పూర్తిగా సూట్ అవుతుందని భావించి సందీప్ ఆమెను ఎంపిక చేశారని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమాలో త్రిప్తి నటన ప్రేక్షకుల అంచనాలను మించేలా ఉంటుందని హేమంత్ మధుకర్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే 'యానిమల్' సినిమాతో త్రిప్తి దిమ్రికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'స్పిరిట్'లో నటించడం ఆమె కెరీర్‌లో మరో కీలక మలుపుగా మారనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక 'స్పిరిట్' సినిమా విషయానికి వస్తే.. ఇది పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సందీప్ రెడ్డి వంగా స్టైల్‌లో యాక్షన్, ఎమోషన్, ఇంటెన్స్ డ్రామాతో ఈ సినిమా రూపొందనుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం.




## జీ5లో ట్రెండింగ్ టాప్-1గా 'డ్రింకర్ సాయి' మూవీ



ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. "బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్" అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై యూత్, మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీలోనూ తన విజయయాత్రను కొనసాగిస్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్-1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరో ధర్మ మహేష్ కనబరిచిన అద్భుత నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటోంది. భావోద్వేగాలు, ప్రేమ, ఆవేశం, బాధ, తిరుగుబాటు స్వభావం వంటి విభిన్న కోణాలను ఆయన ఎంతో సహజంగా పండించారని ఆడియెన్స్ అభిప్రాయపడుతున్నారు. సినిమా మొత్తం తన భుజాలపై మోస్తూ పాత్రలో పూర్తిగా లీనమైన ధర్మ మహేష్ నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్.

హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు.

టెక్నికల్‌గా కూడా 'డ్రింకర్ సాయి' మంచి మార్కులు సాధించింది. దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి కథను నేటి యువతకు కనెక్ట్ అయ్యే విధంగా తెరకెక్కించడంలో విజయం సాధించారు. ముఖ్యంగా భావోద్వేగాలు, ప్రేమ కథ, వినోదం వీటన్నింటినీ బ్యాలెన్స్ చేశారు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణ విలువలను మెరుగ్గా అందించారు.

ఇక సంగీత దర్శకుడు శ్రీవసంత్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రత్యేక బలం అయ్యాయి. విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రంలోని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. కథలోని భావోద్వేగాలను మరింత ప్రభావవంతంగా ప్రేక్షకులకు చేరవేయడంలో సంగీతం కీలక పాత్ర పోషించింది.

ప్రస్తుతం జీ5లో టాప్ ట్రెండింగ్ స్థానాన్ని దక్కించుకున్న 'డ్రింకర్ సాయి'కి వస్తున్న స్పందన చూస్తుంటే, ధర్మ మహేష్ నటనకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ప్రశంసలు ఆయన కెరీర్‌లో ఈ సినిమాను ఒక ప్రత్యేక మైలురాయిగా నిలబెడుతున్నాయి. ఓటీటీ ప్రేక్షకులు భారీగా వీక్షిస్తున్న నేపథ్యంలో 'డ్రింకర్ సాయి'కి రోజురోజుకీ మరింత ఆదరణ పెరుగుతుండటం విశేషం. ప్రస్తుతం జీ5లో ఫ్రీగా అందుబాటులో ఉన్న ఈ చిత్రాన్ని ఇంకా చూడని వారు తప్పకుండా చూడాలని టీమ్ కోరుకుంటోంది.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com